మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 28.07.2026 | సంపుటి : 01 | సంచిక : 207 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 28.07.2026 | Volume : 01 | Issue :207 | Pages : 12 | Cost : 2/- |


## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

- ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా
- చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయం


2లో

## పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

### - మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు

- ●గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ సవరణ బిల్లు
- ●బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- ●బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్
- ●విపక్ష సభ్యుల ఆందోళనతో సభను


PTI

**న్యూఢిల్లీ,జులై 27 :** పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా వి పక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ




## కృష్ణా జలాల్లో వాటాకు ఎపి డిమాండ్

- బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేసిన ఎపి
- విచారణను సెప్టెంబర్‌కు వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,జులై 27 :** కృష్ణా జలాల్లో వాటాకు సంబంధించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సోమ వారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మిగతా2లో...

## తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం

- ఆగస్ట్ 1 నుంచి రాష్ట్రంలో అమలు
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి


2లో

## ఆగస్ట్‌లో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

- కసరత్తు చేస్తున్న ప్రభుత్వం


2లో

## ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం- విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం - అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,జులై 27 :** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు

మిగతా2లో...

## హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

- పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం
- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్



**హైదరాబాద్,జులై 27 :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి

మిగతా2లో...



## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కెసిఆర్ పరామర్శ

- ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ సిఎం

**హైదరాబాద్,జులై 27 :** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

### కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**న్యూఢిల్లీ,జులై 27 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి



ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో

మిగతా2లో...

## ఆదర్శంగా మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్



**హైదరాబాద్,27 :** మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిదునాక్ష్మికంగా సందర్శించారు. సోమవారం మోడల్ స్కూల్‌ను సందర్శించి పాఠశాలలో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థులకు

మిగతా2లో...

# పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు.కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు.అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్‌తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ–పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే, వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ

# ఆదర్శంగా మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ముందుకు సాగాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సాంకేతిక వనరులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, వసతి గృహాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వసతుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.సమయాల్లో విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు సేవలను పాఠశాల వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటిన ప్రధాన కార్యదర్శి, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీ శశాంక్, శ్రీ కృష్ణ ఆదిత్య జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం విజయ్‌కు మద్రాస్ హైకోర్టు భారీ షాక్



**హైదరాబాద్,జులై 27:** సీఎం విజయ్‌కు మద్రాస్ హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకాలు రాజ్యాంగంలోని 14, 16 అధికరణాలకు (సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు) విరుద్ధమని పేర్కొంటూ సోమవారం కీలక తీర్పు వెలువరించింది.గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, తన కరూర్ పర్యటనలో బాధితుల కుటుంబాలకు చెందిన 31 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు.

# శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

**న్యూఢిల్లీ,జులై 27 :**నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంను ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# కృష్ణా జలాల్లో వాటాకు ఎపి డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం కేసును పరిశీలించింది. సుదీర్ఘ విచారణ చేయాల్సి ఉన్నందున.. ఈ కేసును ప్రత్యేక బెంచ్ ముందు విచారణకు నివేదిస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది.ఈలోగా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కృష్ణా నదీ జలాల వాటాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ట్రిబ్యునల్ తీర్పును కేంద్ర ప్రభుత్వం నోట్గి÷ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పైనే ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం

**అమరావతి,జులై 27 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించ నున్నట్లు తెలిపారు. ఏపీ పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు జరగనున్నట్లు పవన్ పేర్కొన్నారు. బీపీటీ సూపర్్గ÷న్ బియ్యం కేజీ రూ.52, పచ్చి బియ్యం కేజీ రూ.50కి అందజేయడంతో సామాన్యులకు ఊరట లభించనుందని తెలిపారు. ఏపీ ప్రజలకు అండగా ఉండేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎంవో కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'కూటమి ప్రభుత్వం సామాన్యుడికి అండగా నిలుస్తుందని చాటి చెప్పేలా ఏపీ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నా. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యులకు సాంత్వన చేకూర్చే లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టడం హర్షణీ యం. ఆగస్టు 1 నుంచి ఏపీలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యం అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. బీపీటీ సూపర్్గ÷న్ బియ్యం కేజీ రూ.52కు, గ్రేడ్-1 పచ్చి బియ్యం కేజీ రూ.50కి అందించనున్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. సామాన్యులపై ధరల భారం పడకుండా కూటమి ప్రభుత్వం తరఫున ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడాన్ని స్వాగతి స్తున్నా. బహిరంగ మార్కెట్ ధరలను సమీక్షించి, మిల్లర్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ పాలనాపరమైన నిర్ణయం సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని విశ్వసిస్తున్నా' అని పవన్ పేర్కొన్నారు.

# ఆగస్ట్‌లో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

**హైదరాబాద్,జులై 27 :** రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలను ఆగస్టులో నిర్వహించే అవకాశం ఉన్నది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇప్పటి వరకు సమావేశాలు జరుగలేదు. సాధారణంగా సమావేశానికి, సమావేశానికి మధ్య ఆరు నెలలు మించవద్దు. ఈ లెక్కన సెప్టెంబర్‌లోపు శాసనసభ సమావేశాలు జరుగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టులో కనీసం వారం రోజులపాటు శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 17 నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. లేక పోతే ఆగస్టు 24 నుంచి జరగవచ్చని అంటున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆదివారం కొన్ని జాతీయ మీడియా చానళ్లతో మాట్లాడుతూ.. ఆగస్టులో శాసనసభ సమావేశాలు పెడ్తామని, ఈ సమావేశాల్లో.. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీచేసే వారి కనీస వయోపరిమితిని 25 ఏండ్ల నుంచి 21 సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో మరికొన్ని తీర్మానాలు, బిల్లులు పెట్టే అవకాశం ఉన్నది. శాసనసభ, శాసనమండలిలో ఆధునీకరించిన భవన సముదాయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టులో ప్రారంభించనున్నారు. ఇటీవల శాసనసభకు వచ్చిన రేవంత్‌రెడ్డి.. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెంట్రల్ హాల్ సహా మంత్రుల చాంబర్ల పునర్నిర్మాణ పనులను ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

# ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

## వర్షం పడితే చిత్తడే.. పారిగాం-- పెనుకంగ రహదారిపై రైతుల ఆవేదన




**ప్రజావాణి, జూలై 27,** సిర్పూర్(టీ): మండలం లోని పారిగాం గ్రామం నుండి పెనుకంగ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వర్షాలు పడితే పూర్తిగా బురదమయంగా మారుతోంది. రహదారిపై అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొనడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లాలన్నా, పంటలను తరలించాలన్నా తీవ్ర అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శంకుస్థాపన కూడా నిర్వహించినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో రహదారి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమవుతుండటంతో ప్రజలు అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, పారిగాం--పెనుకంగ రహదారిని పూర్తి చేయాలని రైతులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మతిస్థిమితం సరిగా లేక తప్పిపోయిన మహిళా వృద్ధురాలు

- **ఆచూకీ తెలిస్తే తెలియజేయాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి**
- **ఆచూకీ తెలియజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడినని ప్రకటన**



**చెన్నూరు, జూలై 27,ప్రజావాణి:**మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో మహిళా వృద్ధురాలు మతిస్థిమితం లేక తప్పిపోయిన ఘటన వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం గంగిపల్లి లోని బంధువుల ఇంట్లో పెళ్లికి గత సంవత్సరం 2025 సెప్టెంబర్ 5వ తేదీన హాజరు అయిందని,మతిస్థిమితం కోల్పోయిన మహిళా వృద్ధురాలు ఎటో వెళ్ళిపోయిందని తెలిపారు.ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదని,దీనిపై జైపూర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చామని తెలిపారు.ముఖ్యంగా వృద్ధాశ్రమాలలో,అనాధ శరణాలయాల్లో, హాస్పిటల్లో, దేవాలయం, దర్గాల వద్ద ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ మహిళా వృద్ధురాలు పేరు అమీనాభీ భర్త పేరు షేక్ మహ్మద్,వయసు 80 సంవత్సరాలు,చిరునామా గోదావరిఖని జనగామ ,రామగుండం మండలం,పెద్దపల్లి జిల్లా.వివరాలు తెలిసిన వారు 8688916946, 9951952239,7981405930 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలియజేయగలరని,వివరాలు తెలిపిన వ్యక్తులకు తగిన పారితోషికం ఇస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మంథని బీసీ బాలికల హాస్టల్ మూసివేతపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 27, ప్రజావాణి:**మంథని బీసీ బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ హాస్టల్‌ను సందర్శించగా తాళం వేసి మూసి ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, వార్డెన్ల నిర్లక్ష్యంతో హాస్టళ్లు మూతపడుతున్నాయని, అడ్మిషన్ల సమయంలో హాస్టళ్లు అందుబాటులో లేకపోవడం విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఎస్సీ బాలికల హాస్టల్ కూడా ఇదే పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించి హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సమస్యలపై సమీక్ష నిర్వహించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 27, ప్రజావాణి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథనిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులకు ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, రూ.1000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్, ఉచిత వైద్యం, ఉద్యోగాల్లో 20 శాతం రిజర్వేషన్, పిల్లలకు ఉచిత విద్య కల్పించాలని కోరారు. కేకే కమిటీ ద్వారా ఇచ్చిన హామీలను ఆగస్టు 15లోపు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న బోయిన్‌పేట్ కౌన్సిలర్ శ్రీలత క్రాంతి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 27, ప్రజావాణి:** మంథని పట్టణంలోని 6వ వార్డు బోయిన్‌పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ తనకు వచ్చిన రెండు నెలల కౌన్సిలర్ వేతనాన్ని పేదల సంక్షేమానికి వినియోగించారు. బోయిన్‌పేట్‌కు చెందిన నాలుగు నిరుపేద కుటుంబాలకు బియ్యం, కిరాణా, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల వేతనాన్ని ప్రజలకే వినియోగిస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నానని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బోయిన్‌పేట్ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం సేవ చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## ‘యోగా’లో”మోహన్ కృష్ణ గౌడ్”కు గోల్డ్ మెడల్

- **రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు ప్రకటించిన జిల్లా ప్రెసిడెంట్ పుష్పలీల.**
- **జీవనక్రియలో భాగం కావాలి: అవార్డు గ్రహీత మోహన్ కృష్ణ గౌడ్**




**ప్రజావాణి,నెల్లికుదురు:** యోగాసనాల పోటీలలో కారంగుల మోహన్ కృష్ణ గౌడ్ బంగారు పతకం పొంది అపూర్వ ఘనత సాధించారు. మహబూబాబాద్ జిల్లాలో జిల్లా స్థాయి యోగాసన కాంపిటేషన్ పోటీలు 2026 జమాండ్ల పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించారు. సంబంధిత పోటీలలో మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామానికి చెందిన కారంగుల మోహన్ కృష్ణ గౌడ్ పాల్గొని యోగాసనాలలో అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకొని గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. దీంతో యోగాసన స్పోర్ట్స్ మానుకోట జిల్లా అధ్యక్షురాలు తూణం పుష్పలీల విజేత మోహన్ కృష్ణ గౌడ్ కు గోల్డ్ మెడల్ మెడలో వేసి ప్రశంసిస్తూ సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం జిల్లాలో నెంబర్ వన్ గా నిలిచిన మోహన్ కృష్ణ గౌడ్ ను రాష్ట్రస్థాయి యోగాసనా కాంపిటీషన్ కు ఎన్నికైనట్లు జిల్లా ప్రెసిడెంట్ తూణం పుష్పలీల ప్రకటించారు.

‘యోగ’జీవనక్రియలో భాగం కావాలి..

మోహన్ కృష్ణ గౌడ్

యోగ ప్రతి వ్యక్తి జీవనక్రియలో భాగం కావాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య భారత్ సాకారమవు తుందని గోల్డ్ మెడల్ గ్రహీత మోహన్ కృష్ణ గౌడ్ అన్నారు.ఎంతో మంది ప్రాచీన భారత ఋషులు,ధ్యానులు అనుభవపూర్వకంగా ఆరోగ్యం కోసం అందించిన యోగ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. యోగాను ఐక్యరాజ్యసమితితో అంతర్జాతీయదినోత్సవం గా ప్రకటింప చేయించి ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తం చేయడం ప్రపంచ ప్రజల ఆరోగ్య పరక్షణ కోసమే అన్నారు. తాను బీటెక్ చదువుతున్నప్పటికీ యోగ పట్ల ఆసక్తితోనే నిత్యం యోగాసనాల తో పాటు,ప్రాణాయామం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఒత్తిడి, అలసట లేకుండా నిత్యం ఉత్సాహాన్ని పొందుతున్నట్లు చెప్పారు. యోగాను విద్యార్థులు,యువకులు,మధ్య వయస్కులు,వృద్ధులు అనే తారతమ్యం లేకుండా అందరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కాగా యోగాలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మోహన్ కృష్ణ గౌడ్ స్వగ్రామం తాళ్లఊకల్ తో పాటు మరిపెడ మండలంలో ప్రజలుహర్షం వ్యక్తంచేస్తూ అభినందనలవెల్లువ కొనసాగిస్తున్నారు.

## అంగన్వాడి పోస్ట్ లలో అవకతవకలు!

- **స్థానికేతరులకు పోస్టు వచ్చేలా పైరవీలు..**
- **రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో ఎటువంటి చర్యలు తీసుకొని అధికారులు.**




**మఠంపల్లి జూలై 27 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలంలో అంగన్వాడి పోస్ట్ లలో అవకతవకలు. కొన్నిచోట్ల స్థానికేతరులకు అంగన్వాడీ పోస్టులు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారనే విషయం స్థానికంగా కలవరపెడుతున్నాయి.స్థానికేతరులు అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదు. అంగన్‌వాడీ నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులు ఖచ్చితంగా స్థానిక నివాసి అయి ఉండాలి. స్థానిక నిబంధనలు అంగన్‌వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసే మహిళలు సంబంధిత గ్రామం, పట్టణం లేదా వార్డుకు చెందిన స్థానికులై ఉండాలి. గిరిజన ప్రాంతాలు, తండాలు లేదా గూడేలలోని పోస్టులకు కేవలం ఆయా ప్రాంతాలకు చెందిన ఎస్టీ మహిళలు మాత్రమే అర్హులు. ఇతర ప్రాంతాల వారు లేదా స్థానికేతరులు ఈ పోస్టులకు దరఖాస్తు చేయడానికి అవకాశం లేదు. ఈ విషయం తెలిసినా కూడా కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో అధికారులకు మాయ మాటలు చెప్పి స్థానికత లేకున్నా కూడా ఆధార్ కార్డు రాకుండా ఓటర్ ఐడి లేకుండా తులమోఫలము ఇచ్చి అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేస్తున్నారు ఈ ప్రక్రియ మొత్తం ఉన్నతాధికారులకు తెలిసి జరుగుతుందా! తెలిసినా తెలియనట్టు వ్యవహరిస్తున్నారా? అని మండల ప్రజలు షాక్ అవుతున్నారు. ప్రతి విషయంలోనూ ఇలా అధికారులు పట్టించుకోకుండా అర్హతలు లేని వాళ్లకు ఉన్న పోస్టులు ఇచ్చేస్తే అర్హత ఉన్న వాళ్ళు ఎన్నో సంవత్సరాల నుండి అదే గ్రామంలో ఉన్న వాళ్ళ పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఈ అంగన్వాడీ పోస్టుల అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం ద్వారా రైతులు పారిశ్రామికవేత్తగా మారే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.






**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 27**సోమవారం తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం పై రైతులకు కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు మహిపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు సమావేశం లో ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, డిఆర్డిఓ శ్రీనివాసరావు, రైతులు ప్రజాప్రతినిధులతో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులు మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనెటీగల,పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో అదనపు ఆదాయాన్ని, ఆర్థిక భద్రతను అందించే ముఖ్యమైన వ్యవసాయాధారిత, ఉద్యాన అనుబంధ రంగాలుగా చెప్పుకోవచ్చు అన్నారు..:నిరుద్యోగ యువత, మహిళ లు, రైతులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు. కల్పించ బడతాయి అన్నారు.: ప్రభుత్వ పథకాల ద్వారా సబ్సిడీలు, శాస్త్రీయ పద్ధతిలో శిక్షణా కార్యక్రమాల ఏర్పాటు. చేస్తున్నట్లుఅదనపు ఆదాయం పెంపొందించే విధంగా తేనె,పుట్టగొడుగుల ఉత్పత్తుల కు మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని యూనిట్ల ఏర్పాటు. చేసుకోవాలన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో కుటీర పరిశ్రమగా పుట్టగొడుగుల సాగు. తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయ వనరులు. సమకూరుతాయన్నారు : ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖల ద్వారా అందే సబ్సిడీలు, శిక్షణ వివరాలు. సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ విచ్చిన్నం చేసే చర్యలు మానుకోవాలి పిఏసియస్ వైస్ చైర్మన్



**ప్రజావాణి శాయంపేట** బ్రహ్మ దేవుడు అడ్డొచ్చిన మాజీ స్పీకర్ మధుసూదనచారి ఏమ్మెల్యేగా ఏ పార్టీ నుండి ప్రాతినిద్యం వహిస్తారో చెప్పాలని శాయంపేట మండల పిఏసియస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి అన్నారు తను మాట్లాడుతూ భూపాలపల్లి ఇన్చార్జిగా నియోజకవర్గం యొక్క బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఉంటారు ఆయన నాయకత్వం లోనే బిఆర్ఎస్ పార్టీ యొక్క కార్యచరణ ఉంటుంది అని వేల మంది కార్యకర్తల సాక్షిగా, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సాక్షిగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేసిన విషయం విధితమే రాష్ట్రంలో మరియు భూపాలపల్లి నియోజక వర్గం లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చేస్తున్న పోరాటానికి ప్రజలు భ్రమరధం పడుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను విచ్చిన్నం చేస్తూ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కుమారుడు నిన్న ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బ్రహ్మదేవుడు దిగివచ్చినా సరే భూపాలపల్లి నియోజకవర్గం నుండి మధుసూదనాచారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు, జిల్లా తెచ్చిన నాయకుడే ఎమ్మెల్యే అని కాలర్ ఎగరేసి చెప్పాలని కార్యకర్తలకు చెప్పడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు మధుసూదన చారి పార్టీ వ్యవస్థాపక వ్యక్తిగా మాకు మీరంటే చాలా అభిమానం, కానీ పార్టీ విధివిధానాలకు కట్టుబడి పని చేయాల్సిన మీరు,రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తో పాటు సమానమైన హోదా శాసనమండలి సభా ప్రతిపక్షనేతగా ఉన్న మీరు భూపాలపల్లినియోజకవర్గం లో మాత్రం బిఆర్ఎస్ పార్టీని, పార్టీ వర్కర్స్ ను మోసం చేయాలనుకోవడం దేనికి నిదర్శనమో వివరించాలి భూపాలపల్లి లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయిఅధికార కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తున్న ఈ సమయంలో, పార్టీలో అంతర్గత విభేదాలకు తావిచ్చే వ్యాఖ్యలు కార్యకర్తల్లో అయోమయం, నిరుత్సాహాన్నికలిగిస్తున్నాయి మీరు మీ కుమారుడు చేసే వ్యాఖ్యలు, పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు భిన్నమైన సందేశాన్ని కార్యకర్తలకు అభ్యర్థుల ఎంపిక, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం పార్టీ నాయకత్వానిదే తప్ప, వ్యక్తిగత ప్రకటనల ద్వారా కార్యకర్తలను అయోమయంలోకి నెట్టడం పార్టీ ప్రయోజనాలకు ఏమాత్రం అనుకూలం కాదు.ఒక రాజకీయ పార్టీలో వ్యక్తుల సిద్ధాంతం, పార్టీ క్రమశిక్షణ, పార్టీ నిర్ణయాలకే అత్యున్నత ప్రాధాన్యం ఉండాలి. అన్నారు భూపాలపల్లి లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి. అన్నారు

అందువల్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భూపాలపల్లినియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితిపై దృష్టి సారించి,పార్టీ శ్రేణులకు స్పష్టమైన మార్గ దర్శకత్వం అందించాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు పార్టీ అధిష్ఠానం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని గౌరవిస్తూ, అధికారి కంగా నియమించబడిన నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి నాయకత్వంలో సమిష్టిగా ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుంది కాబట్టి ఆ దిశగా పనిచేద్దామని కోరారు.

# విత్తన మేళాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నల్లబెల్లి ,జులై 27 ప్రజావాణి:**ఖరీఫ్ సీజన్‌లో రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. సోమవారం నల్లబెల్లి మండలం మేడపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ధ్రువీకరించిన విత్తన స్టాళ్లను సందర్శించి, వాటి నాణ్యత, లభ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండేలా వరికి బదులుగా కందులు, పెసర్లు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. గుర్తింపు పొందిన సంస్థల ద్వారా లభించే ధ్రువీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా రశీదు (బిల్లు) తీసుకోవాలని, సంచులపై ఉన్న వివరాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే వినియోగించాలని కోరారు.రైతులకు పంటల ఎంపిక, యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం



అవగాహన కల్పించాలని ఆదేశించారు. శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ ప్రభుత్వ సూచనలు అనుసరిస్తే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ సహాయ



సంచాలకులు (ఆదా) బొమ్మేనా శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి రజిత బన్న, విస్తరణాధికారులు రంజిత్, రాకేష్, శివకుమార్, త్రివేణి, మేడపల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, స్థానిక రైతులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ లో ఓటు ఎంతో విలువైనది

- బీరప్ప గడ్డ డివిజన్ ఎస్ ఐ ఆర్ లో మందుముల పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీరప్ప గడ్డ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా కార్యక్రమాన్ని పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ లోని సమీపంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు నమోదు, సవరణలు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు. అనంతరం బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు.అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను



సమర్పించాలని సూచించారు. అలాగే ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొట్టు రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బజార్ జగన్నాథ్ గౌడ్, సందీప్ భూషణ్, జగదీష్ ,



మధుసూదన్, సుశీల, గీత, ప్రేమలత, ఈశ్వరి, ఫహీమ్, రాము గౌడ్, తూర్పాటి జంగయ్య, శ్రవణ్, సుబ్బారావు, రమేష్ గౌడ్, సోను గౌడ్, శ్రవంతి, శ్రీలత, టైలర్ సీను, టైలర్ బాలు, సాయిలు, గవ్వల సంతోష్, రాములు గౌడ్, దుర్గా, ఎడ్ల అంజయ్య, శరత్, శంకర్, నరేష్, శ్రీకాంత్ రెడ్డి, కాశీ, వంశీ, బబ్లూ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.బేడా బుడగ జంగాల బస్తి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎల్ నినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి:

- సాదుల పవన్ కుమార్
- నంగునూరు విత్తన మేళాలో రైతులకు సూచనలు

**ప్రజావాణి,నంగునూరు, జూలై 27:**ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సూచించారు. సోమవారం నంగునూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల విత్తన మేళాను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయ రంగంపై స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్ నినో కారణంగా వర్షాల కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో సాగు చేయగలిగే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తక్కువ కాలంలో పండే పంటలను ఎంపిక చేసుకుని నష్టాలను తగ్గించుకోవాలని తెలిపారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక పంటల విజయానికి కీలకమని పేర్కొన్నారు. ధృవీకరించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని రైతులకు సూచించారు. విత్తనాల కొనుగోలు సమయంలో వాటి నాణ్యత, మొలక శాతం, నిల్వ కాలం అంశాలను పరిశీలించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సలహాలు, సూచనలను పాటించి సాగు ప్రణాళిక రూపొందించుకుంటే



మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. విత్తన మేళాలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. వర్షపాతం తగ్గిన పరిస్థితుల్లో పంటలపై పడే ప్రభావం, నీటి నిర్వహణ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, తేమ సంరక్షణ చర్యలు వంటి అంశాలపై వివరించారు. అలాగే రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ విత్తన మేళాలో వివిధ రకాల నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సాంకేతికతలు, పంటల నిర్వహణ పద్ధతులపై రైతులకు సమాచారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 29 తేదీ వరకు జరిగే మేళాను రైతులు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలానికి చెందిన రైతులు, విత్తన డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై వ్యవసాయ నిపుణుల నుంచి సలహాలు పొందారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతుల్లో అవగాహన పెంపొందించడం, వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

**వ్యవసాయ అధికారులపై మార్కెట్ కమిటీ ఛైర్మన్ అసహనం**

నంగునూరు రైతు వేదికలో జరిగిన విత్తన మేళా ప్రారంభ కార్యక్రమంలో రైతులు ఎవరు పాల్గొన లేదు. కేవలం డీలర్లు మాత్రమే ఉన్నారు. రైతులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి వ్యవసాయ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కోపంతో సదస్సు నుండి వెళ్లిపోయారని సమాచారం.

# బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం:

- దాసరి ఉష
- ఆగస్టు 7న బెంగళూరులో అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ
- మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన బీసీ నాయకులు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, జూలై 27** బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోని జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బీసీ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ



సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమగ్ర జనగణనలో బీసీ కులగణనను ప్రత్యేకంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలని కోరారు.దేశ సంపదను సృష్టిస్తున్న ఉత్పత్తి కులాలు బీసీలేనని పేర్కొన్న ఆమె, కేవలం సంక్షేమ పథకాలతో సరిపెట్టుకోకుండా రాజ్యాధికారమే బీసీల లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించినప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని, అందుకోసం బీసీ వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, రాష్ట్ర కార్యదర్శి కన్నా రమేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ రమేష్, ఉపాధ్యక్షుడు బొద్దుపల్లి లక్ష్మణ్, అధికార ప్రతినిధి కంకటి శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీధర్, సర్పంచులు పోల్ దాసరి, కలవేని రమేష్ ముదిరాజ్, సాయికుమార్, బీజేపీ సీనియర్ నాయకుడు బుర్ర లక్ష్మీనారాయణ, బీసీ జేఏసీ మీడియా ప్రతినిధి అబ్దుల్ మల్లిక్, మండల అధ్యక్షుడు రవి, కార్యదర్శి భూమన్న, బొల్లం భూమేష్, కన్నం శ్రావణ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

- 15 ఏళ్ల తర్వాత పూర్వ మిత్రులు ఒకే వేదికపై

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఖమ్మం నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్ లో ఘనంగా జరిగింది. 15 ఏళ్ల తరువాత పూర్వ విశ్రాంత ఉద్యోగులు ఒకచోట కలుసుకొని విధి నిర్వహణలో ఉన్నప్పుడు వారు చేసిన ఉద్యోగ బాధ్యతలను, సేవలను, తీపి గుర్తులను, జ్ఞాపకాలను, గుర్తు చేసుకుంటూ ఆడి పాడి అలరిస్తూ నెమరేసుకున్నారు. పదవి విరమణ పొందిన తర్వాత అందరూ ఎక్కడెక్కడికో వెళ్లి స్థిరపడ్డారు, ఎన్నోసార్లు కలుద్దామనుకున్న ఎవరు అందుబాటులో లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాల్లో, జిల్లాలలో ఉండడం వలన కలవలేకపోయారు. కానీ ఏదో ఒకరోజు పూర్వ ఉద్యోగులను ఖచ్చితంగా కలవాలనే తపనతో ఉన్నవారికి ఆదివారం గ్రాండ్ గాయత్రి హోటల్ వేదికగా మారింది. ఈ కార్యక్రమానికి బాధ్యులుగా వ్యవహరించిన కెఎస్ గోపాల్, కాశబోయిన అనంతరాములు ను తోటి మిత్రులు ఘనంగా సత్కరించి, సన్మానించి అభినందించారు.






# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన టి ఎన్ జి వో అర్బన్ జెన్స్ సెక్రెటరీ గాండ్ల రమేష్



**ప్రజావాణి జిల్లా పతినిధి పెద్దపల్లి జులై 27**టి ఎన్ జి వో పెద్దపల్లి అర్బన్ జెంట్స్ సెక్రటరీ గాండ్ల రమేష్ పటేల్ మర్యాదపూర్వక భేటీ టీఎన్జీవోస్ టి ఎన్ జి వో పెద్దపల్లి అర్బన్ జెంట్స్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా గాండ్ల రమేష్ పటేల్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై త్వరితగతిన స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రిని కోరారు.దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ పెద్దపల్లి అర్బన్ జెంట్స్ సెక్రటరీగా తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న తోటి ఉద్యోగులకు గాండ్ల రమేష్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్, సందీప్ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, అందరి సహకారంతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని గాండ్ల రమేష్ పటేల్ పేర్కొన్నారు.

# గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో గోమాతని జాతీయ జంతువుగా ప్రకటించాలని వినతి పత్రాలు జిల్లా కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగింది.

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జులై 27.**మెదక్ జిల్లా కేంద్రంలో రామాలయం నుంచి ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ వారికు గోమాత నినాదాలతో మెదక్ జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష సంతకాలతో గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని మెదక్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పిం చడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాజ్ అనిల్ గోపాల్ గారు, సాయిబాబాగౌడ్ గారు, శివాజీ గారు, మల్కాజి సత్యనారాయణ గారు రేవంత్ సింగ్ రాజగోపాల్ గారు, పృథ్వి రాజ్,హిందూ బంధువులు భజన భక్తులు గోమాత రక్షకులు పాల్గొనడం జరిగింది...





# తుంపర వర్షంతో పత్తి పంటకు ఊరట



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 27, ప్రజావాణి:**మంథని ప్రాంతంలో అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న చిరుజల్లులు పత్తి పంటకు ప్రాణం పోస్తున్నాయి. ఇటీవల వర్షాభావంతో ఇబ్బందులు పడిన రైతులకు ఈ తుంపర వర్షం ఊరటనిచ్చింది. మరోవైపు చిరుజల్లుల కారణంగా పత్తి చేలలో కలుపు మొక్కలు దట్టంగా పెరగడంతో రైతులు కలుపు తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. పంట ఎదుగుదలకు ఈ వర్షాలు అనుకూలంగా మారుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మంథని ప్రాంతంలో సుమారు 9000 ఎకరాలలో పత్తి పంటను సాగు చేస్తున్నారు.

# గాగిల్లాపూర్‌లో ఇంకుడు గుంతలపై గ్రామస్తులకు అవగాహన సధస్సు

**బెజ్జంకి, జూలై 27 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎర్రల జానకిరాజు హాజరై మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలా చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లు ఎండిపోకుండా ఉంటాయని తెలిపారు. అలాగే ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.కార్యక్రమం అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. మహిళా సంఘాల చొరవను సర్పంచ్ అభినందిస్తూ, గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు తడకపల్లి పవన్, కల్లేపల్లి లక్ష్మీ శ్రీనివాస్, చాతవేణి మహేష్, సొల్లు బాలయ్య, న్యాలం శారద శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు ముత్యం శోభ, సీఏలు కొమిరే మంజుల, కల్లేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు..



# 5 వ తరగతి విద్యార్థులకు నవోదయ అవకాశం

- జులై 31లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
- పాఠశాలల హెచ్ఎం లకు ఆదేశాలు జారీ.
- కోటగిరి ఎంఈఓ శ్రీనివాసరావు.



**కోటగిరి/ప్రజావాణి:-**మండల పరిధిలోని 5వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షకు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కోటగిరి మండల విద్యాధికారి శ్రీనివాసరావు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2027-28 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ అర్హులని తెలిపారు.నవోదయ ప్రవేశ పరీక్ష నిమిత్తం 5వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఆయన ఆదేశించారు.జులై 31 2026 లోగా 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పూర్తి చేయించాలని ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నవంబర్ 28 న నవోదయ ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రతి విద్యార్థికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈఓ కోరారు.

# శ్రీ మడేలేశ్వరస్వామి బోనాలకు చైర్మన్ కుఆహ్వాన పత్రిక


- ముస్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి ఆహ్వాన పత్రిక అందించిన
- రజక సంఘం అధ్యక్షులు వరంగంటిసదానందం




**జమ్మికుంట జులై 27 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలో తేదీ:31-07-2026 రోజున ఉదయం 09:00 గంటలకు అంగరంగ వైభవంగా జరిగేటటువంటి శ్రీ మడేలేశ్వరస్వామి వారి బోనాలకు రాగలరని ముస్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి ఆహ్వాన పత్రిక అందించిన రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందంబూరుగుపల్లి రాముమల్లికార్జున్ రాజేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జులై 2026** వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల లక్ష్మి అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 3,50,000 రూపాయల విలువ గల ూజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.9979/CMRF-LOC/2026, Dated:25-07-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:23-07-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Vasala Laxmi, W/O CHINNA NARSAIAH, H.NO.4-39, KISTAMPET, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.3,50,000/- (Rupees Three Lakh Fifty Thousand Only) to undergo automodified implantation cardaic defibrillator implantation..

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Vasala Laxmi,
W/O CHINNA NARSAIAH,
H.NO.4-39, KISTAMPET, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# అర్హత గల ప్రతి ఒక్కరికీ ఒక్క ఓటు హక్కు కల్పించాలి..

- చందుర్తి మండలంలోని పలు గ్రామాల బూత్ లెవల్ ఏజెంట్లకు, సభ్యులకు (SIR) కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ చల్మెడ లక్ష్మీనరసింహారావు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జులై 2026** చందుర్తి మండలంలోని మూడపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట, అనంతపల్లి గ్రామాల పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, SIR కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులేని విధంగా రూపొందించే అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే, ూ×= కార్యక్రమంపై ఎలాంటి అపోహలకు తావు లేకుండా, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బూత్ లెవల్ ఏజెంట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, మండల సర్పంచ్ లు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.



**నేరేడుచర్ల, ప్రజావాణి జూలై 28:** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అధ్యక్షులు షేక్ యూసుఫ్ అధ్యక్షతన భారతరత్న, మాజీ రాష్ట్రపతి, "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కలాం ఆశయాలు, విలువలు నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు ఆర్. అంజయ్య, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, మూలగుండ్ల వెంకట్ రెడ్డి, సభ్యులు రూపావత్ బాలు, మహేంద్ర, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ద

# అంగన్వాడీ చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, జూలై 27(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్‌తో మాట్లాడిన ఆయన,చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం,గుడ్లు, పాలు తదితర ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం,పోషణ విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. అనంతరం అంగన్వాడీ చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, లక్ష్మీనరసింహా స్వామి టెంపుల్ కమిటీ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, నాయకులు పర్శ సంతోష్, మైల ప్రభాకర్, ర్యాకం రాజు, రాజిరెడ్డి, రొడ్డ ఐలయ్య, బాబు, రాజు, రవి, విశ్వేశ్వర రెడ్డి, రవిశంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ సదుపాయాలు కల్పించాలి:

- సీపీఎం
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 27:** పెద్దపల్లి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్ సి టి స్కాన్ ), ఎంఆర్ఐ ఎం ఆర్ ఐ వంటి ఆధునిక వైద్య సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు కల్లెపల్లి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన నాయకులు అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ, కొంతమంది వైద్యులు రోగులను పూర్తిగా పరీక్షించకుండానే మందులు సూచిస్తున్నారని, తమ ఆరోగ్య సమస్యలను వివరించుకునేందుకు కూడా తగిన అవకాశం ఇవ్వడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రతి రోగిని శ్రద్ధగా పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా తెలుసుకున్న తర్వాతే చికిత్స అందించేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి కావడంతో ప్రతిరోజూ అధిక సంఖ్యలో ఓపీ రోగులు వస్తున్నారని, ప్రస్తుతం ఉన్న ఓపీ విభాగంపై తీవ్ర ఒత్తిడి నెలకొన్నందున ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అదనంగా మరో ఓపీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అత్యాధునిక వైద్య సేవల కోసం సీటీ స్కాన్ (సి టి స్కాన్ ), ఎంఆర్ఐ ఎం ఆర్ ఐ సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి. జ్యోతి, సిపెల్లి రవీందర్, జిల్లా నాయకులు మోదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, నరేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే కలెక్టర్ స్పందన

- చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ
- ఇటీవల ఎంజేపీ బాలుర విద్యాలయం ప్రిన్సిపాల్ సస్పెండ్
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కు హెచ్చరిక
- శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచన



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జులై 2026** సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులు, ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? నాణ్యతా ఎలా ఉంది? అని ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె ఇతర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. అక్కడి నుంచి విద్యార్థుల వసతి గదులకు వెళ్లి.. టాయిలెట్లు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**వెంటనే సమస్యలు పరిష్కరించాలి**

విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ను పిలిపించి.. జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వేములవాడ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇటీవల తనిఖీ చేసి.. నిర్వహణలో లోపాలను గుర్తించారు. విచారణ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి పాఠ్యాంశం కీలకమని ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వసతులను సద్వినియోగం చేసుకొని.. విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు.

# సర్వసభ్య సమావేశంలో 39 ఎజెండా అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

- ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తప్పులు లేకుండా పూర్తి చేయాలి:
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 27:** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ముందు భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన 39 ఎజెండా అంశాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కౌన్సిలర్లు, వార్డ్ అధికారులు, బీఎల్‌వోలు బి ఎల్ వో లు మెప్మా ఆర్‌పీలతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని 36 వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు, వార్డ్ అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. అవసరమైతే ప్రతి వార్డులో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డ్ అధికారులు, మెప్మా ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరికి ఊటకుంట,పొలానికి పంట కుంట, ఇంటికి ఇంకుడు గుంత - జలసిరి లక్ష్యం

- ఇందిరమ్మఇల్లు,వి.బి.జి.ఆర్.ఏ.ఏం.జి పురోగతి ,ఎన్.ఎఫ్.బీ. ఎస్.లపై పలు సూచనలు.
- నీళ్లను డబ్బులాగా ఖర్చు చేయాలి.
- జలసిరిపై ఎంపీడీవోలు జీ.విష్ణు, చందర్ నాయక్ పిలుపు.








**కోటగిరి/ప్రజావాణి:-** డబ్బులు నీళ్లలాగా ఖర్చు పెట్టే నానుడి నుండి నీళ్లను డబ్బులాగా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని కోటగిరి,పోతంగల్ ఎంపీడీవో లు జి.విష్ణు,చందర్ నాయక్ అన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జలసిరి, ఇందిరమ్మ ఇల్లు,వి.బి.జి.ఆర్.ఏ.ఏం.జి పురోగతి,ఎన్.ఎఫ్.బీ.ఎస్.లపై ఎంపీడీ వోల అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెం ట్లు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లు విష్ణు,చందర్ నాయక్ మాట్లాడుతూ. గ్రామాలలో జల సిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మహిళా సంఘాల సహకారం ఎంతో అవసరమని ఎంపీడీవో తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఊరికి ఊటకుంట, పొలానికి పంట కుంట,ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటయ్యే విధంగా కృషి చేయాలని ఆయన పిలు పునిచ్చారు. ఈ లక్ష్యాల సాధనకు గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,మహిళా సంఘాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. జలసిరి విజయానికి మహిళా సంఘాల సహకారం కావాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు,వి.బి.జి. ఆర్.ఏ.ఏం.జి. ల పురోగతి.ఎన్ ఎఫ్.బీ.ఎస్.లపై ఎంపీడీవోలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల స్పెషల్ ఆఫీసర్ ముని నాయక్,కోటగిరి ఏపీఎం భాస్కర్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనరాజ్,ఏపీవో గంగారం,కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన జీ.పి.కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని USFI ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముట్టడి

● రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్

**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై :27**విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ నేడు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య USFI అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి హాజరయ్యారు. సందర్భంగా USFI రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గుంచడమయిందని అన్నారు. కేంద్రంలో విద్యార్థి వ్యతిరేక విధానాలు తీసుకొస్తూ చదువులకు దూరం చేస్తున్నారు. ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువస్తూ విద్యను పూర్తిగా కార్పోరేట్ మయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను పై చదువులకు వెళ్లకుండా చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 10వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న కనీసం వాటి గురించి ఆలోచన చేయడం లేదని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందుల గురి చేస్తున్నాయి. మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా




రాష్ట్రంలో పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తెస్తాం అని చెబుతూ ఇప్పటికీ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేసిన దాకనాలు లేవు. వేల కోట్ల రూపాయలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు దండుకుంటున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు నేడు 60% కనీస సౌకర్యాలు లేని విద్యాసంస్థలు ఉన్నాయి. గురుకులాలు ఖ+దీఎ లు సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు లేక రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాల్సిన వార్డెన్లు నిలువును ఇంప్లిమెంటేషన్ చేసే పరిస్థితి లేదు. పై అధికారులు మాత్రం చూస్తూ కోరుకుంటున్నారు



తప్ప పర్యవేక్షణ ఉండటం లేదు. విద్యార్థులకు రావాల్సిన మిస్కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును చూస్తే విద్యారంగాన్ని పూర్తిగా కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు విద్యను ధారా దత్తం చేయడానికి పూనుకుందని అర్థమవుతుంది. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయలేకపోతే రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికైనా సిద్ధపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు సందీప్, రాష్ట్ర కమిటీ సభ్యుడు రవితేజ, జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా నాయకులు సుదర్శన్, నవీన్, తులసి, రుక్మిణి, వెంకటేష్, శ్రీలత, ధరణి, ప్రియాంక, చందన, సాహితి, సాకేర

# ఎస్టిపిపిలో సింగరేణి డైరెక్టర్ తిరుమల రావు పర్యటన



**జైపూర్, జూలై 27,ప్రజావాణి:**మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమల రావు సోమవారం పర్యటించారు. సింగరేణి డైరెక్టర్ కు ప్లాంట్ ఈడి సిహెచ్. చిరంజీవి , జీఎం లు ఎం నరసింహా రావు ,ఎం మదన్ మోహన్ స్వాగతం పలికారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమల రావు ముందుగా 1ఐ 800 మెగావాట్ల ప్లాంట్ కి సంబంధించిన నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. దీనిలో భాగంగా నిర్మిస్తున్న బాయిలర్ పనులను, ట్రాక్ హపర్ పనులను పరిశీలించారు. అనంతరం వివిధ విభాగాల విభాగాధిపతులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడుతూ.. 1X 800 మెగావాట్ల ప్లాంట్ కి సంబంధించిన నిర్మాణ పనుల పట్ల, దీనిలో భాగంగా నిర్మిస్తున్న బాయిలర్ పనుల పట్ల, ట్రాక్ హపర్ నిర్మాణ పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ప్లాంటు అధికారులు, ఉద్యోగులు అందరు సమిష్టిగా, కలిసి పనిచేస్తూ, నిర్ణిత సమయానికి మూడో యూనిట్ పనులను పూర్తీ చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటు ఈడి సిహెచ్ చిరంజీవి , ఎస్టిపిపి జీఎం ఎం నరసింహ రావు , జీఎం(పిసిఎస్) మదన్ మోహన్ , సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా ,ఎజిఎం (ఈ అండ్ ఎం) సూర్యనారాయణ రాజు,1X800మెగా వాట్ ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్ ,పర్సనల్ విభాగాధిపతి ఎస్వి రాజేశ్వర్ రావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గొడిశలపేటలో ఘనంగా ప్రారంభమైన 'సీడ్ మేళా'

● ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జులై 27 (ప్రజావాణి):**రైతులకు నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎండపల్లి మండలంలోని గొడిశలపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన మూడు రోజుల 'సీడ్ మేళా' (జూలై 27 నుండి 29 వరకు) ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహిస్తున్న సీడ్ మేళాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ... ఎల్నినో ప్రభావం వల్ల నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున, వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని వివరించారు. కందులు, పెసర్లు వివిధ రకాల కూరగాయల విత్తనాలను ఈ మేళాలో విక్రయానికి అందుబాటులో ఉంచారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు వాటి సాగు యాజమాన్య పద్ధతులు, యాజమాన్య మెళకువలపై అధికారులు తగిన సాంకేతిక సూచనలు అందించారు. "రైతులు సీడ్ మేళాను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం ద్వారా లభించే ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి సందీప్, కే మౌనిక, ఎస్ లావణ్య, పాతగూడూరు సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి లతో పాటుగా స్థానిక మండల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మియాపూర్ గండి మైసమ్మ రహదారి అభివృద్ధి పనులను సమీక్షించిన శ్రీధర్ బాబు

● పాల్గొన్న మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి
● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జీ మంత్రి డి శ్రీధర్ బాబు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొంపల్లి--బహదూర్పల్లి రహదారి, మియాపూర్ గండిమైసమ్మ చౌరస్తా రహదారి అభివృద్ధి పనుల పురోగతిని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండలంలోని కొంపల్లి బహదూర్పల్లి రహదారి, మియాపూర్ గండిమైసమ్మ చౌరస్తా రహదారి అభివృద్ధి పనులను పరిశీలించేందుకు విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు జిల్లా కలెక్టర్ మను చౌదరి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనులలో భూనిర్వాసితులకు ముందుగా నష్టపరిహారం అందించాలని సైబరాబాదు కమీషనర్ సృజనకు సూచించారు. అటవీ శాఖ అనుమతులు సాధించి, ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యుత్తుశాఖ వారి పనులలో



భాగంగా ఎలక్ట్రిక్ పోల్ షిఫ్టింగ్ ఎంత వరకు అయ్యాయని, మిగిలినవి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు పనుల నిరంతరాయ అమలుకు వీలు కల్పించేందుకు, దూలపల్లి బహదూర్పల్లి గ్రామాలలో భూసేకరణ ప్రక్రియను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతం చేసి పూర్తి చేయాలని కొంపల్లి దుండిగల్ డిప్యూటీ కమిషనర్ను ఆదేశించడం జరిగింది. అటవీ ప్రాంతంలో ఉన్న అన్ని విద్యుత్ స్తంభాలను ఆగస్టు 15వ తేదీలోగా తరలించే పనిని, హెచ్ఎండిఏ సహకారంతో ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని టిజిఎస్పిడిసిఎల్ కు సూచించారు. విద్యుత్ స్తంభాల మార్పిడి పూర్తయిన వెంటనే మిగిలిన రోడ్డు పనులను తక్షణమే



ప్రారంభించి, సెప్టెంబర్ నెలాఖరులోగా మొత్తం రోడ్డు పని పూర్తయ్యేలా చూడాలని హెచ్ఎండిఏ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రాజెక్ట్ పరిధిలోని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, ప్రతిపాదిత తుఫాను నీటి కాలువ యొక్క అలైన్మెంట్తో సహా వివరణాత్మక ప్రతిపాదనను సిద్ధం చేసి, వీలైనంత త్వరగా పరిశీలన నిమిత్తం కమీషనర్ కు సమర్పించాలని ఎచ్ ఎమ్ డి ఏ ఆదేశాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకెష్ కుమార్, డిసిలు , ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, హెచ్ఎండిఎ, టిజిఎస్పిడిసిఎల్, అటవీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు డా. భూమా మదనయ్య.




**చిత్తూరు జూలై 27 ప్రజావాణి :** విద్యారంగంలో 36 సంవత్సరాలు గా వినూత్న బోధనా పద్ధతులలో, విశిష్ట సేవలు అందించి నందుకు ప్రతిభను గుర్తిస్తూ "వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్", వారిచే డా. భూమా మదనయ్య కు "జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు" ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ అరగొండ (బాలికలు) పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయులు గా డా. భూమా మదనయ్యకు ఆదివారం జూలై 26న బెంగళూరులో ని గాంధీభవన్ నందు "వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్" సంస్థ ప్రతినిధులచే ఆయనను సత్కరించి అవార్డు, మెడల్, మెమెంటుతో పాటు ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం గతంలో చదవలవాడ ట్రస్ట్ తిరుపతి వారి నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, 2012-2013 లో గుణాత్మక విద్యా కార్యక్రమంలో కలకడ మండల విద్యాశాఖ అధికారి మరియు మండల అభివృద్ధి అధికారి నుండి ప్రతిభా ప్రశంస అవార్డును, 2004 లో ఐకాన్ ఆఫ్ ఇండియా అవార్డు, 2025 లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం జరిగింది. పిల్లల సంపూర్ణ మూర్తి మత్వ వికాసానికి ఎంతగానో కృషి చేయడం జరిగింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న డా. భూమా మదనయ్య కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ అరగొండ (బాలికలు) పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం మరెన్నో అవార్డులు అందుకోవాలని, అరగొండ పాఠశాల ఉపాధ్యాయునికి ఇంతటి గౌరవం దక్కడం ఎంతో గర్వకారణమని తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నామినేషన్ చేసి ఉన్నారు. ప్రభుత్వం గుర్తించి అవార్డు ప్రధానం చేయాలని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు ఆయనను అభినందించారు.

# 21 ఏండ్లకే చట్టసభల్లోకి.. యువతకు అవకాశం కల్పించాలి

● సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన అమలు కావాలి

**నంగునూరు, జూలై 27:**చట్టసభల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయోపరిమితిని 25 నుంచి 21 ఏండ్లకు తగ్గించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదన ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుస్తుందని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యువతకు రాజకీయాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఇది చారిత్రాత్మక నిర్ణయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ, శాసనమండలి సంయుక్త సమావేశంలో ఈ అంశంపై సమగ్రంగా చర్చించి ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తెలంగాణ ప్రభుత్వం భావించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 25 ఏళ్ల కనీస వయస్సును 21 ఏండ్లకు, శాసనమండలి, రాజ్యసభ సభ్యత్వానికి ఉన్న 30 ఏళ్ల పరిమితిని 25 ఏండ్లకు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని



కోరనున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయోపరిమితిని 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించడంతో యువతకు ప్రజాస్వామ్యంలో మరింత భాగస్వామ్యం కలిగిందని గుర్తుచేశారు. అలాగే 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల్లో పోటీ చేసే కనీస వయస్సును 21 ఏండ్లకు తగ్గించడంతో ఎంతో మంది యువ నాయకులు ఎదిగారని పేర్కొన్నారు. నేటి యువత 21 ఏండ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, పారిశ్రామిక వేత్తలుగా, అంతర్జాతీయ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ తమ ప్రతిభ చాటుకుంటున్నారన్నారు. అలాంటి యువతకు చట్ట సభల్లోనూ అవకాశం కల్పించడం సమాజానికి మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. యువ నాయకత్వం పెరగడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కొత్త ఆలోచనలు వస్తాయని చెప్పారు. పారదర్శకత,జవాబుదారీతనం పెరిగి అవినీతి నిర్మూలనకు బాటలు పడతాయని దేవులపల్లి యాదగిరి ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# జూలై 31లోపు త్రైమాసిక వాహన పన్ను చెల్లించండి

● గడువు దాటితే 100 నుంచి 200 శాతం వరకు జరిమానా: జిల్లా రవాణా అధికారి



**తిరుపతి, జూలై 27 (ప్రజావాణి):**తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని రవాణా వాహనాల యజమానులు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక (30 సెప్టెంబర్ 2026తో ముగియనున్న) వాహన పన్నును ఈ నెల 31వ తేదీలోపు తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ సూచించారు. గడువులోపు పన్ను చెల్లిస్తే ఎలాంటి జరిమానా ఉండదని ఆయన తెలిపారు. వాహన యజమానులు రవాణా శాఖ అధికారిక వెబ్సైట్ లేదా పరివాహన్ సేవ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో సులభంగా పన్ను చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఆన్లైన్ సేవలను వినియోగించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు జరిమానాలను కూడా నివారించవచ్చన్నారు. అయితే జూలై 31 తర్వాత పన్ను చెల్లించకుండా వాహనాలు తనిఖీల్లో పట్టుబడితే మోటారు వాహన చట్టం ప్రకారం పన్నుతో పాటు జరిమానా కూడా విధించబడుతుందని హెచ్చరించారు. ఆగస్టు నెలలో పట్టుబడితే 100 శాతం జరిమానాతో, సెప్టెంబర్ నెలలో పట్టుబడితే 200 శాతం జరిమానాతో పన్ను వసూలు చేయనున్నట్లు తెలిపారు. కాబట్టి చివరి తేదీ వరకు వేచి ఉండకుండా జూలై 31లోపు త్రైమాసిక వాహన పన్ను చెల్లించి అనవసర జరిమానాలు, ఇబ్బందులను నివారించాలని జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ వాహన యజమానులకు విజ్ఞప్తి చేశారు.

# గ్రేటర్ హైదరాబాద్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 లో మెరిసిన ఆక్స్ఫర్డ్ స్కూలు విద్యార్థులు

● బంగారు పతకాలు, వెండి పతకాలు,కాంస్య పతకాలు సాధించారు
● విద్యార్థులకు అభినందనలు చెప్పిన స్కూల్ యాజమాన్యం

**శేరిలింగంపల్లి :(ప్రజావాణి)జూలై 27** గ్రేటర్ హైదరాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రేటర్ హైదరాబాద్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 (ఉస్మానియా యూనివర్సిటీ) పోటీలలో ఆక్స్ఫర్డ్ స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు, ఈ ఛాంపియన షిప్లో హైదరాబాద్, రంగారెడ్డి, జిల్లాలకు చెందిన వందలాది మంది అథ్లెట్లు వివిధ ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను



గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించారు ఆక్స్ఫర్డ్ స్కూలు విద్యార్థులు లాంగ్ జంప్, రన్నింగ్




రేస్,జావెలిన్ త్రో, షార్ట్ పుట్,పోటీల లోబంగారు , వెండి, కాంస్య పతకాల తో విజయం సాధించారని స్కూలు ప్రిన్సిపాల్ తెలిపారు. స్కూలు ప్రిన్సిపాల్ మాలిని ప్రశాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బోనాల మహోత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డికి ఆహ్వానం..



మెదక్ పట్టణ ముదిరాజ్ సంఘం, బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 2న నల్లపోచమ్మ అమ్మవారికి బోనాల మహోత్సవం, ఆగస్టు 3న పలహారం బండి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డిని శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బోనాల మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం, బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పురం గ్రామంలో ఘనంగా తీజ్ పండుగ



**మఠంపల్లి జూలై 27 (ప్రజావాణి)** :సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలం లోని సుల్తాన్ పురం గ్రామంలో బంజారాల సాంప్రదాయ అతిపెద్ద పండగ అయిన తీజ్ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. తొమ్మిది రోజులు పెళ్లి కానీ యువతులు మేరమా యాడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. అదేవిధంగా గ్రామస్తులందరూ ఇట్టి పండుగను వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, పశువులు బాగుండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ప్రతి ఏటా నిర్వహించే సాంప్రదాయ పండుగ తీజ్ పండుగ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. అదే విధంగా చక్కటి వాతావరణం లో గ్రామ ప్రజలు, బంధువుల సమక్షంలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూక్య కొండ, బానోతు శ్రీను, ధరావత్ సైదులు, భూక్య బాలయ్య, మాలోతు రాజు, మాలోతు బాలు, నరసింహ, భూక్య రెడ్యా, బానోతు కొండ, ఆంజనేయులు, గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు, పిల్లలు, బంధుమిత్రులు అందరూ పాల్గొని తీజ్ పండుగ నిర్వహించడం జరిగింది.

# ఎస్జీటీలకు బోధన మెలకువలపై శిక్షణ.., ఆర్పీలకు సన్మానం



**ఆర్మూర్ టౌన్ జూలై 27(మన సమగ్ర ప్రజావాణి):** అర్మూర్ మండలంలోని ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయిలో బోధన నైపుణ్యాల మెరుగుదలతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించే విధానాలపై ఈ నెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రెండు విడతలుగా, ఒక్కో విడతలో మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం అర్మూర్ మోడల్ స్కూల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా (ఆర్పీలు) స్వరూప, రజిత, మధులత, దివ్య మేడంలు ఉపాధ్యాయులకు సమర్థవంతమైన శిక్షణ అందించారు. శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆర్పీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్పీలు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, సౌద సంతోష్, సరోజనతో పాటు మండలంలోని పలువురు ఎస్జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి... !

- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం-2010 ప్రకారం వైద్య సంస్థల నమోదు, పునరుద్ధరణ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొని జిల్లా లోని వైద్య సంస్థల రిజిస్ట్రేషన్, పునరుద్ధరణ, నిబంధనల అమలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వైద్య సంస్థలకు రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ మంజూరు చేసే ముందు ప్రతి ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలోని అన్ని నిబంధనలు తప్పనిసరిగా అమలవుతున్నాయో లేదో పరిశీలించాలని, తనిఖీల్లో ఏవైనా లోపాలు గుర్తించినట్లయితే సంబంధిత ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి, నిర్దిష్ట గడువులోగా వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోపాలను సరిచేయని వైద్య సంస్థలకు రెన్యువల్ మంజూరు చేయ రాదని స్పష్టం చేశారు.ప్రతి వైద్య సంస్థలో రోగులు, వారి సహాయకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న వైద్య సంస్థలు లోపాలను సరిదిద్దిన అనంతరం కరెక్షన్ రిపోర్టులను సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), ఉప ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన సామగ్రి, పనుల అంచనాలను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లాలోని వైద్య సంస్థల రిజిస్ట్రేషన్ స్థితిగతులను అధికారులు వివరించారు. జిల్లాలో ఆయుష్ కేంద్రాలు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆసుపత్రులు, క్లినిక్‌లు, దంత వైద్యశాలలు కలిపి మొత్తం 689 వైద్య సంస్థలు నమోదు కాగా, వాటిలో 595 యాక్టివ్, 94 ఇన్‌యాక్టివ్ గా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 47 ప్రొవిజనల్ సర్టిఫికెట్లు జారీ చేయగా, 9 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే 25 శాశ్వత సర్టిఫికెట్లు జారీ చేయగా, 4 దరఖాస్తులు తిరస్కరించబడి, 21 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, మరో 12 దరఖాస్తులు ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం పోలీసు శాఖ వద్ద, 12 దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎంహెచ్ఓ) వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్, ఏసిపి, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ., కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్: 32వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



**మొయినాబాద్, జూలై 27,(ప్రజా వాణి):** మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్నగర్ పరిధిలోని 151 సర్వే నంబర్లో.. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలకు సంబంధించి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బాధితులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఇవాల్టితో 32వ రోజుకు చేరుకున్నాయి. పాలకులు హామీలతో కాలయాపన చేయకుండా వెంటనే స్థలాలను కేటాయించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. 290 పేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

# తిరుమలాపూర్ గ్రామ సభలో పలు కఠిన తీర్మానాలు

- బహిరంగ మలవిసర్జనకు రూ.5000 జరిమానా.
- బాల్య వివాహాలు,మత్తు పదార్థాలపై ఉక్కుపాదం.
- ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి.
- గ్రామస్తులకు సర్పంచ్ బోయి సైదవ్వ పిలుపు.










**కోటగిరి/ప్రజావాణి:**–పలు కీలక తీర్మానాల మధ్య పోతంగల్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామసభ సోమవారం సర్పంచ్ బోయి సైదవ్వ అధ్యక్షతన ఘనంగా జరిగింది. గ్రామాభివృద్ధి,ప్రజారోగ్యం,శాంతిభద్రత లపై సభలో విస్తృత చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా పలు తీర్మానాలు గ్రామసభ ద్వారా ఆమోదించారు.

గ్రామ పరిశుభ్రత:–

గ్రామ పరిశుభ్రత కొరకై బహిరంగంగా మలవిసర్జన చేసిన వారికి రూ.5,000 జరిమానా విధించాలని తీర్మానించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు.

బాల్య వివాహాలు:–

గ్రామంలో బాల్య వివాహాలు చేయరాదని తీర్మానించారు.18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు అలాగే 21 సంవత్సరాల లోపు



అబ్బాయిలకు వివాహం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్తు పదార్థాలు:–

21 సంవత్సరాలు నిండని వారికి సిగరెట్,గుట్కా,మత్తు పదార్థాలు విక్రయిస్తే రూ.5,000 జరిమానా విధిస్తామని.దుకాణ సముదాయాలలో కాలం చెల్లిన వస్తువులు అమ్మిన వారికి రూ.5,000 జరిమానా ఉంటుందని తెలిపారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలు:–

మాదకద్రవ్యాలు సేవించిన వారని గానీ సరఫరా చేసిన వారిని గానీ పట్టించినచో వారికి రూ.10,000 రివార్డు ఇస్తామని ప్రకటించారు.బాధ్యులపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా గ్రామసభలో ఇంటికి ఇంకుడు గుంత,పొలానికి పంట గుంత నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటింటి కుళాయిలకు ట్యాబులు పెట్టుకోకుంటే జరిమానాలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ గ్రామ సభలో భాగం గా డ్వాక్రా,బాల గ్రామ సభలు కూడా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ సంజీవ్,జీపీ.కార్యదర్శి వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు ఆస్మా బేగం,రమాబాయి,లక్ష్మీబాయి,లక్ష్మి, కాశయ్య,గ్రామ పెద్దలు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగాధర్, లింగయ్య, శంకర్ పటేల్,నాగేశ్వరావు పటేల్,కాలే లాల య్య, బొంబాయి రాములు,సి.ఏ.అనుజ, ఫీల్డ్ అసిస్టెంట్ జయరాం, మహిళా సంఘాల ప్రతినిధులు హనుమవ్వ, సుజాత, నఫీసా, పోషవ్వ,రుక్కవ్వ, నాగమణి,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో సీపీఎస్ రద్దు కోసం జనజాగరణ యాత్ర

- ఓపీఎస్ పునరుద్ధరణే లక్ష్యమని ఉద్యోగ, ఉపాధ్యాయుల పిలుపు.
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం

**సిరిసిల్ల, ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ( టి.ఎస్.సి.పి.ఎస్.ఈ. సి ) ఆధ్వర్యంలో చేపట్టిన 'జనజాగరణ యాత్ర' ఘనంగా కొనసాగింది. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్ )ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఈ యాత్ర 17వ రోజున సిరిసిల్లకు చేరుకుంది. సిరిసిల్ల కలెక్టరేట్ సమీపంలోని రగుడు చౌరస్తాలో జిల్లా అధ్యక్షుడు రేగుల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గడ్డం వెంకటేష్, మహాదేవ్, చంద్రకాంత్‌లకు జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు.సీపీఎస్‌తో ఉద్యోగుల భవిష్యత్తు అభద్రతలో సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ...గత 22 ఏళ్లుగా సీపీఎస్ విధానం వల్ల లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామాజిక, ఆర్థిక అభద్రతను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులు పదవీ విరమణ చేసినప్పటికీ, వారికి కనీస స్థాయి పెన్షన్ కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగులు, ప్రభుత్వం ప్రతి నెల చెల్లిస్తున్న భారీ మొత్తాలు షేర్



మార్కెట్‌కు అనుసంధానమవుతున్నాయని, మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా ఉద్యోగుల కష్టార్జిత నిధులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానంలో ఉన్న స్థిరమైన పెన్షన్, డీఏ వంటి భద్రతలు సీపీఎస్‌లో లేవని వివరించారు.

ఆగస్టు 23న 'చలో హైదరాబాద్' విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 23న నిర్వహించే 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం

అనంతరం యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు వేములవాడ



ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో పాటు, పీఎఫ్ఆర్‌డీఏ పరిధిలో ఉన్న సుమారు ?20,000 కోట్ల నిధుల అంశాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సానుకూలంగా స్పందించిన విప్

వినతిపత్రంపై స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను, పీఎఫ్ఆర్‌డీఏ నిధుల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్య బీసీ బిడ్డ ఐ ఉండి బీజేపీ నేతగా మాట్లాడడం సరికాదు...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 27** హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా హాల్‌లో సోమవారం రోజున నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పలు అంశాలపై మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బీసీ సంక్షేమం , విద్యా రంగ అభివృద్ధి , రాష్ట్ర ప్రభుత్వ చర్యలు , బీజేపీ నాయకుల వైఖరి పై ఆయన స్పందించారు. ఆర్. కృష్ణయ్య తాను బీసి బిడ్డగా చెప్పుకుంటూ , ప్రస్తుతం బీజేపీ తరఫున మాట్లాడుతున్నారని బీర్ల ఐలయ్య విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాం లో బీసీ సంక్షేమ హాస్టళ్లకు సుమారు 6 వేల కోట్ల ఫీజు బకాయిలు పేరుకు పోయి నప్పుడు ఆర్. కృష్ణయ్య ఒక్కసారి కూడా ప్రశ్నించ లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని డైట్ చార్జీలు , కాస్మోటిక్ చార్జీలను గణనీయంగా పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. విద్య , వైద్య రంగాలకు దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని , తెలంగాణను విద్యా




రంగంలో అగ్రస్థానం లో నిలపాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని చెప్పారు. విద్యా వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకురావాలనే ఉద్దేశం తో ప్రభుత్వం జీఓ--9ను తీసుకువచ్చిందని , అయితే ప్రస్తుతం ఆ జీఓ న్యాయస్థానంలో పెండింగ్ లో ఉందని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం , అప్పులు , తప్పిదాలను సరిదిద్దుకుంటూ ముందు కు సాగుతున్నామని , ఆగస్టు నెలాఖరు నాటికి విద్యార్థుల ఫీజు బకాయిలన్నీ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేశారు.

అందువల్ల విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిన విషయం కూడా ఆర్. కృష్ణయ్యకు కనిపించడం లేదా అని ప్రశ్నించిన ఆయన , రాష్ట్ర ప్రభుత్వం 26,674 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం పాఠశాలలను మూసివేసి వైన్ షాపులను పెంచిందని ఆరోపిస్తూ , ప్రజా ప్రభుత్వం మాత్రం పేద విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసించే అవకాశాలు కల్పిస్తోందని అన్నారు.ఇప్పటికైనా ఆర్.కృష్ణయ్య విమర్శలకు పరిమితం కాకుండా ప్రజా ప్రభుత్వానికి నిర్మాణాత్మక మైన సలహాలు , సూచనలు ఇవ్వాలని బీర్ల ఐలయ్య సూచించారు. అదేవిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ , ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రాని కి ప్రత్యేకంగా ఏమి ఇచ్చారో బీజేపీ నాయకులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు కేంద్రం నుంచి తెలంగాణకు ఎలాంటి నిధులు , ప్రాజెక్టులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు.

# మెగా డీఎస్సీపై ఆరోపణలు కాదు రుజువులు చూపించు

- జగన్ పై మంత్రి సవిత ఫైర్
- చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఎద్దేవా
- కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్న వైసీపీ
- బీసీ గర్జన పేరుతో మరో డ్రామా
- జగన్ శవ రాజకీయాలపై ప్రజల్లో విసుగు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి వైసీపీకి గుణపాఠం ఖాయం : మంత్రి సవిత
- గిద్దలూరులో ఇంటింటికీ తెలుగుదేశం
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధినిపై వివరించిన మంత్రి
- కూటమి పాలనపై ప్రజల్లో వస్తున్న స్పందనపై మంత్రి సవిత హర్షం





**అనంత పురం బ్యూరో జూలై 27 మన ప్రజా వాణి** మెగా డీఎస్సీపై ఆరోపణలు కాదు రుజువులు చూపించమంటే జగన్ ముఖం చాటేస్తున్నాడని, దమ్ముంటే చర్చకు రా అని సవాల్ చేస్తున్నా పారిపోతున్నాడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. అయిదేళ్ల పాటు నిరుద్యోగులను మోసం చేసిన జగన్ కు మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ శవ రాజకీయాలు చేస్తున్న వైసీపీని స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే మున్సిపల్, జెడ్పీ ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. బీసీ గర్జన అంటూ మరో డ్రామాకు వైసీపీ తెరలేపిందని, జగన్ ను, ఆ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టంచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తు.చ.తప్పకుండా అమలు చేస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లో పరుగులు పెట్టిస్తోందని అన్నారు. గిద్దలూరు మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు రాజానగర్ లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో కలిసి మంత్రి సవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పనులు పూర్తి కావొస్తున్నాయన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు అందజేయాలన్నదే సీఎంచంద్రబాబు లక్ష్యమన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, తల్లికి వందనం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం..ఇలా ఎన్నో పథకాలను కేవలం రెండేళ్ల కాలంలోనే అమలు చేశామన్నారు. త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ ఇప్పటికే అందిస్తున్నామని, వచ్చే నెల ఏడో తేదీ నుంచి నేతన్న సేవలో పథకం పేరుతో ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం ఇవ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు.

**నిరుద్యోగులకు జగన్ మోసం**

అయిదేళ్లలో జగన్ ఒక్కసారి కూడా టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా, నిరుద్యోగులను మోసగించారని మంత్రి సవిత మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు తన మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పై సంతకం చేసి, 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కోర్టుల్లో ఎన్నో కేసులు వేశారన్నారు. ఆ అడ్డకుంలన్నీ అధిగమించి, మంత్రి నారా లోకేశ్ మెగా డీఎస్సీని ఎటువంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించారన్నారు. ఓర్వలేని తనంతో మెగా డీఎస్సీ నిర్వహపై జగన్ విషం కక్కుతున్నారన్నారు. ఎటువంటి అక్రమాలు జరగకపోయినా, అవినీతి జరిగిందంటూ జగన్ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరోపణలు కాదు...రుజువులు చూపించు... చర్చకు రా...అంటే చేతకాత, జగన్ ముఖం చాటేసి పారిపోతున్నాడని మండిపడ్డారు. మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు జగన్ కు లేదని మంత్రి సవిత ఆగ్రహం వక్తంచేశారు.

**బీసీ గర్జన పేరుతో వైసీపీ డ్రామా**

అయిదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించడమేకాకుండా, ఇదేంటని ప్రశ్నించి వారిని తీవ్ర వేధింపులకు గురిచేశారన్నారు. బీసీలపై తప్పుడు కేసులు పెట్టి వారిని అన్ని విధాలా భయభ్రాంతులకు గురిచేశారన్నారు. అవన్నీ మర్చిపోయి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోడానికి వైసీపీ మరోసారి బీసీ జపం చేస్తోందన్నారు. బీసీ గర్జన అంటూ కొత్త డ్రామాకు తెరతీసిందన్నారు. బీసీలెవరూ జగన్ ను గాని, వైసీపీని గాని పట్టించుకోరన్నారు. జగన్ ఎన్ని నాటాకాలు ఆడినా బీసీలు ఆయనను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కూటమి ప్రభుత్వానికి బీసీలు దన్నుగా ఉన్నారని మంత్రి సవిత తెలిపారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పనితీరుపై మంత్రి ప్రశంసలు కురిపించారు. నియోజకవర్గంలో అభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిదే గెలుపులి**

కులాలు, మతాలు మధ్య చిచ్చు పెడుతూ, శవ రాజకీయాలకు పాల్పడే వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మంత్రి సవిత తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి వైసీపీకి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి అభ్యర్థులకే ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయం చేసుకుంటూ విజయానికి కృషి చేయాలని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు.

**యోగ, క్షేమాలు తెలుసుకుంటూ... పథకాలు వివరిస్తూ...**

అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డితో కలిసి మంత్రి సవిత గిద్దలూరు మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు రాజానగర్ లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆప్యాయంగాపలుకరిస్తూ, కుటుంబ యోగా, క్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పెన్షన్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అందాయా... ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారా...ఫ్రీ బస్ సౌకర్యం వినియోగించుకున్నారా..? అని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని, రాజధాని అమరావతి, పోలవరం పనులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ దశరథ ఆచారి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా.



**మన ప్రజావాణి మంథని ప్రతినిధి.** ఈరోజు మంథనిలో బస్సు డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈమిటిఅంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని ధర్నా చేయడం జరిగింది . ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మంథని డిపో కమిటీ గౌరవ అధ్యక్షులు బూడిదగణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా 29 అంశాలను యాజమాన్యమే పరిష్కరించుకుంటుందని మిగతా మూడు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు అందులో భాగంగానే 29 అంశాల పరిష్కారం కోసం యాజమాన్యం అందులో భాగంగానే యా యా ఈ డి కమిటీని నియమించింది ఈ కమిటీ సమావేశమై కొన్ని డిమాండ్లను పరిష్కరించడానికి అంగీకరించింది అందులో ఉద్యోగ భద్రతపై కమిటీ వేస్తామని అన్నారు కానీ ఇంతవరకు వాటిని అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కావున కమిటీ అంగీకరించిన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు ములుగు రాజయ్య సిఐటియు నాయకులు సందీప్ ఇంకా డిపో కార్మికులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి: కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 27**స్కిల్ డెవలప్‌మెంట్ విస్తరణ, ఐటీఐల బలోపేతంపై కేంద్ర మంత్రి జయంత్ చౌదరితో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి భేటీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లు ఏ టి సి ఏర్పాటు చేసి, యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాల శిక్షణతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామితో కలిసి కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి, విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల విస్తరణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ల ఏ టి సి ఎస్ ఏర్పాటు, ఐటీఐల బలోపేతం, కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి పథకాల సమర్థ అమలుపై విస్తృతంగా చర్చించారు.స్థానిక యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ అందించి, శిక్షణ అనంతరం పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏ టి సి ఎస్ ఏర్పాటు చేయాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి కేంద్ర మంత్రిని కోరారు.అదేవిధంగా, స్కిల్ ఇండియా కార్యక్రమం కింద మరిన్ని శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, సర్టిఫికేషన్, ప్లేస్‌మెంట్ అవకాశాలను మరింత విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సానుకూలంగా స్పందించారు. సంబంధిత ప్రతిపాదనలను పరిశీలించి, పెద్దపల్లిలో ఏ టి సి ఎస్ ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల విస్తరణ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా వినతులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 134 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జిల్లా 27** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 134 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 64 , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 17 , సర్వే ల్యాండ్స్ 8 , మున్సిపాలిటీ 8 , డి.పి.ఓ 6 , మైనింగ్ 4 , ఉపాధి కల్పన 3 , సంక్షేమ శాఖ 3 , వైద్య ఆరోగ్య 2 , ఇరిగేషన్ 2 , జిల్లా పరిషత్ 2 , వ్యవసాయ 2 , విద్య శాఖ 2 , సివిల్ సప్లై , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , విద్యుత్ , ఎల్.డి.ఎం , డి . సి. ఓ (టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ) , ఆర్టీసీ , హౌసింగ్ , చేనేత జౌళి , కోపరేటివ్ , పౌర సంబంధాలు , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియ జేశారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి బదులు ప్రత్యామ్నాయ (తక్కువ నీటి) పంటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి , ఎల్ ని నో ప్రభావం , వర్షాభావ పరిస్థితులు , ప్రత్యా మ్నాయ పంటల సాగు , నీటి పొదుపు పద్ధతులు , సూక్ష్మ సాగునీటి వినియోగం తదితర అంశాల పై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని మండల స్పెషల్ అధికారులకు , సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ , డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక , జెడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణా అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ అలివేలు , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ సుంకరి యాదయ్యకు ఘన సన్మానం

- పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ ఐ రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు







**జమ్మికుంటజులై 27( ప్రజావాణి)** గ్రాండ్ మాస్టర్ కరాటే 9 డాన్ జీనియస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా జమ్మికుంటకు చెందిన ప్రముఖ కరాటే గురువు డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా డాక్టర్ సుంకరి యాదయ్య ను జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ ఐ రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డాక్టర్ యాదయ్య సాధించిన ఘనత జమ్మికుంట ప్రాంతానికి గర్వకారణమని యువతకు ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణను నేర్పడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారుడాక్టర్ యాదయ్య మాట్లాడుతూ ఈతనపై మరింత బాధ్యతను పెంచిందని యువతకు నాణ్యమైన కరాటే శిక్షణ అందించేందుకు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రమేష్ తో పాటు కరాటే శిష్యులు క్రీడా అభిమానులు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి:

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దాల్లి జులై 27**కలెక్టర్రేట్ ఎదుట బీఆర్ఎస్ భారీ ధర్నా.. రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం పెద్దపల్లి, పెద్దపల్లి నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దన్నారు. సాగునీరు, నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఎరువుల కొరత వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే ఎక్కువకు యూరియా, డీఏపీ, ఎన్‌పీకే ఎరువులను విక్రయిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. యూరియా కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులకు బలవంతంగా ఇతర ఎరువులను అంటగడుతున్నారని పేర్కొంటూ, ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా 24 గంటల నాణ్యమైన ఉచిత త్రీ–ఫేజ్ విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరారు.అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల బకాయి డబ్బులను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్, మోహన్‌రావు, సందీప్‌రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం, బైరం రామ్‌రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్, సలేంద్ర రాములు, విన్నం రవీందర్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య,చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్‌రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనేటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ వార్షికోత్సవం అన్నదానం

- దారి మైసమ్మ అమ్మవారి మొదటి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అలంకరణ పూజ కార్యక్రమం





**జమ్మికుంట జూలై 27 (ప్రజావాణి):** జమ్మికుంట కారు ఓనర్స్ డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాంసాని శంకరయ్య ఆధ్వర్యంలో హుజురాబాద్ రోడ్డులో గల పాల కేంద్రం వద్ద దారి మైసమ్మ అమ్మవారి మొదటి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అలంకరణ కార్యక్రమం పూజారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలో కారు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాంసాని శంకరయ్య లతోపాటు మాచర్ల వినయ్ కుమార్ మహమ్మద్ రఫీక్ సమ్మయ్య కొమురయ్య మిరియాల్ కార్ రాజు అక్బర్ రాజేష్ లచ్చన్న లతోపాటు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ధాన్యం కుంభకోణంపై వేములవాడలో రైతుల ఆగ్రహం.. మధుకర్ ఇంటి పైకెక్కి నిరసన

- ధాన్యం డబ్బులు చెల్లించాలంటూ రైతుల ఆందోళన.. మార్కండేయ నగర్‌లో ఉద్రిక్తత




**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జులై 2026:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసిన ధాన్యం కుంభకోణం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వేములవాడకు చెందిన మధుకర్ నివాసం వద్ద రైతులు సోమవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.పట్టణంలోని మార్కండేయ నగర్‌లో నిర్మాణంలో ఉన్న మధుకర్ ఇంటి రెండవ అంతస్తుపైకి సుమారు 20 మంది రైతులు ఎక్కి ఆందోళన చేపట్టారు. మర్రిపల్లి, నూకలమర్రి, మల్లారం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా తాము విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు ఇప్పటి వరకు తమ బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తమకు రావాల్సిన ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్, డీసీవోలు సంఘటనా స్థలానికి వచ్చి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఆందోళన సమాచారం అందుకున్న వేములవాడ సీఐ వీరప్రసాద్ పోలీసు సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రైతులను శాంతింపజేసేందుకు, పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.ధాన్యం చెల్లింపుల సమస్యపై రైతుల ఆందోళనతో మార్కండేయ నగర్ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని రైతులకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో శానిటేషన్, స్వీపింగ్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం







**నడి కూడా ప్రజావాణి 27:** హనుమకొండ జిల్లాలోని మడికొండ, ధర్మసాగర్, హసన్‌పర్తి, వరంగల్ వెస్ట్, ఎల్కతుర్తి, ఆత్మకూరు, పరకాల బాలికల, పరకాల బాలుర, వర్ధన్నపేట బాలుర, వరంగల్ వెస్ట్ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి డిగ్రీ కళాశాల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు, కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి శానిటేషన్, స్వీపింగ్ నిర్వహణ కోసం అర్హత కలిగిన ఏజెన్సీల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ పి. సుధాకృష్ణ తెలిపారు. టెండర్ దరఖాస్తు ఫారాలను ఈ నెల 28, 29 తేదీల్లో హసన్‌పర్తిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికల) కార్యాలయంలో రూ.1,000 చెల్లించి దరఖాస్తు పొందవచ్చని తెలిపారు.ఈఎండీగా రూ.40,000ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు స్వీకరిస్తామని, టెండర్లను 31వ తేదీ ఉదయం 11 గంటలకు తెరుస్తామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, వర్గాలకు 40 /శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. సమర్పించిన ధ్రువపత్రాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాను 30.07.2026న ప్రకటిస్తామని, ఎంపికైన అభ్యర్థులకు 31.07.2026 ఉదయం 11 గంటలకు హసన్‌పర్తిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికల)లో టెండర్ సీల్ కవర్ తెరవబడును అని వెల్లడించారు. అర్హతలు, ఇతర వివరాల కోసం సంబంధిత గురుకుల పాఠశాలలను సంప్రదించాలని జిల్లా కోఆర్డినేటర్ పి. సుధాకృష్ణ కోరారు.

# సూర్యాపేట జిల్లా ఔషధ తనిఖీ అధికారి ప్రత్యేక తనిఖీలు



**నేరేడుచర్ల,ప్రజావాణి జూలై 27:** నేరేడుచర్లలో మెడికల్ షాపులపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక తనిఖీలు నిబంధనలు ఉల్లంఘించిన ఒక మెడికల్ షాపుకు నోటీసులు జారీ మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలపై ప్రజావాణి ప్రచురితమైన కథనానికి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ శాఖ స్పందించింది. జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సురేందర్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో ఒక మెడికల్ షాపు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాల్సిన కనీస కొలతలు పాటించలేదని గుర్తించిన అధికారులు, సంబంధిత యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు.కొలతలు, బిల్లులు, రిజిస్టర్లు తప్పనిసరి మెడికల్ షాపులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ప్రతి మందుల విక్రయానికి బిల్లు ఇవ్వడం తప్పనిసరి అని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సురేందర్ తెలిపారు. హెచ్-1 వంటి నియంత్రిత మందుల విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు లైసెన్స్ రద్దుకు వెనుకాడం నిబంధనలు ఉల్లంఘించే మెడికల్ షాపులపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే లైసెన్సులు కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

# ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు ఫీజులు భారీ స్థాయిలో ఫీజులు వసూళ్లు చేస్తున్నారు

- ప్రజావాణి పేపర్ వార్తపై పలాస ఎం ఇ ఓ శ్రీనివాసు రావు కు ఆగ్రహము.వచ్చింది.
- పలాస విద్యాశాఖ అధికారికి కోపము వచ్చింది
- మీరు రాసిన వార్త లో ఏ ప్రవేట్ స్కూళ్లు కాలేజీల్లో అక్రం వసూళ్లు చేస్తున్నారో స్కూళ్లు పేరు చెబితే చర్యలు తీసుకుంటాము ..
- ఆయా స్కూళ్లు కాలేజీలు ఫీజులు విషయములో ఆయా స్కూళ్లు చెబితే చర్యలు తీసుకుంటాము .
- పలాస ఎం ఇ ఓ శ్రీనివాసు


ప్రజావాణి తెలుగు దైనిక
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
పలాస జంట పట్టణాల్లో ప్రైవేట్ స్కూళ్లు కాలేజీల్లో ఇష్టానుసారంగా ఫీజులు పెంచేశారు..


**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని ప్రవేట్ స్కూళ్లు కాలేజీల్లో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు అని ప్రజావాణి ప్రతినిధి ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు ఫీజులు వసూలు పై కథనాన్ని రాస్తే ఇక్కడ పలాస విద్యాశాఖ అధికారికి భళే కోపము వచ్చింది.. పలాస జంట పట్టణాల్లో ఏ ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు ఫీజులు విషయములో మీరు చెబితే చర్యలు తీసుకుంటామనీ ఇక్కడ విద్యాశాఖ అధికారి చెప్పడం పై ఇక్కడ చర్చ జరుగుతుంది..

# మైనేర్లను పనిలో పెట్టుకో రాదు హాల్స్ ఓటర్లకు వార్నింగ్...

- హాల్స్ యజమాన్యు లతో అదనపు కలెక్టర్ సమీక్ష.
- నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్సులు రద్దు,హాల్ సీజ్.
- ప్లాస్టిక్ వస్తువులకు బదులు స్టీల్ వస్తువులు వాడాలి.
- హాల్స్ ఓనర్లను హెచ్చరించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ.



**యాదాద్రి భువన గిరి జులై 27 (ఆదాబ్ హైదరాబాద్):** పర్యావరణ పరిరక్షణ , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఫంక్షన్ హాల్స్ యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.సోమవారం రోజు అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ లతో కలసి అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఫంక్షన్ హాల్స్ యజమాను లతో అవగాహన సమావేశం నిర్వ హించారు. మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ పరిరక్షణ , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన , నీటి సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఫంక్షన్ హాల్ యజమాని తప్పనిసరిగా పాటించాలని , నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు ఫంక్షన్ హాల్స్‌ను సీజ్ చేసే వరకు కఠిన చర్యలు తీసు కుంటామని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల కార్మికులు లేదా మైనర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ పనిలో నియమించరాదని స్పష్టం చేశారు. ఫంక్షన్ హాల్స్‌లో ఒకసారి విని యోగించి పారవేసే ప్లాస్టిక్ ప్లేట్లు , గ్లాసులు , చెంచాలు , ఫోర్కులు తదితర వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. వాటి స్థానంలో స్టీల్ పాత్రలు , ఆకుల విస్తర్లు , కాగితంతో తయారైన పర్యావర ణహిత వస్తువులను వినియోగిం చాలని సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు వంటలు , శు భ్రపరిచే పనులకు అవసరమైన మేరకే నీటిని వినియో గించాలని , కుళాయిలు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని , వాడిన నీటిని తోటల నిర్వహణ , శుభ్రత పనులకు పునర్వినియోగం చేయాలని సూచించారు.ప్రతి ఫంక్షన్ హాల్‌లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ తప్పనిసరిగా ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేరేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ లేని ఫంక్షన్ హాల్స్‌కు అనుమతులు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఈ నాలుగు నిబంధనలను అమలు చేయని ఫంక్షన్ హాల్స్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని , అవసరమైతే ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసి ఫంక్షన్ హాల్స్‌ను సీజ్ చేస్తామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధన , పర్యావరణ కాలుష్య నియంత్రణ , భూగర్భ జలాల పరి రక్షణలో ఫంక్షన్ హాల్స్ యజమానులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు , భువనగిరి పట్టణంలోని ఫంక్షన్ హాల్స్ యజ మానులు పాల్గొన్నారు.

# మరిపెటలో విషాదం...ఆర్ఎంపీ నిర్లక్ష్యానికి మూడేళ్ల బాలుడు బలి!

**మహబూబాబాద్ జిల్లా(కేసముద్రం) జూలై 27,ప్రజావాణి.** మహబూబాబాద్ జిల్లా మరిపెట కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్వరంతో బాధపడుతున్న మూడేళ్ల బాలుడు, ఒక స్థానిక ఆర్ఎంపీ క్లినిక్‌లో చికిత్స పొందిన అనంతరం మృతి చెందాడు. ఆర్ఎంపీ చేసిన నిర్లక్ష్య వైద్యమే తమ బిడ్డ ప్రాణం తీసిందని బాలుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఘటన వివరాలు:
స్థానిక సమాచారం ప్రకారం.. మరిపెడకు చెందిన మూడేళ్ల బాలుడు గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు బాలుడిని స్థానికంగా ఉన్న ఒక ఆర్ఎంపీ క్లినిక్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఆ బాలుడికి వైద్యుడు చికిత్స అందించి, కొన్ని మందులు ఇచ్చాడు. అయితే, చికిత్స పొందిన కొద్దిసేపటికే బాలుడి ఆరోగ్యం క్షీణించి, ప్రాణాలు కోల్పోయాడు.






క్లినిక్ మూసివేసి ఆర్ఎంపీ పరారీ:

బాలుడు మరణించాడనే విషయం తెలియగానే సదరు ఆర్ఎమ్‌పీ అప్రమత్తమయ్యాడు. బాధ్యత నుండి తప్పించుకోవడానికి వెంటనే తన క్లినిక్‌కు తాళం వేసి, అక్కడి నుండి పరారయ్యాడు. ప్రస్తుతం అతని ఫోన్ కూడా స్విచ్చాఫ్ వస్తున్నట్లు తెలుస్తోంది.

పోలీసుల దర్యాప్తు -- కుటుంబ సభ్యుల ఆందోళన:
తమ బిడ్డ మరణానికి కారణమైన ఆర్ఎంపీని వెంటనే అరెస్ట్ చేయాలని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలుడి తల్లిదండ్రులు, బంధువులు క్లినిక్ ముందు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న మరిపెట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న ఆర్ఎంపీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని, విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# చైన్ స్నాచింగ్ కేసు విజయవంతం ఇద్దరు నిందితుల అరస్టు...

- భువనగిరి డివిజన్ డీఎస్పీ రవీందర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 27** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణంలో వృద్ధ దంపతుల ను మోసం చేసి బంగారు మంగళసూత్రం అపహరించిన ఇద్దరు నిందితుల అరెస్ట్,చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు , భువనగిరి డివిజన్ డీఎస్పీ బి. రవీందర్ పర్యవేక్షణలో బీబీనగర్ పోలీసులు చైన్ స్నాచింగ్ కేసును విజయవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. క్రైం నెం. 241/2026 , సెక్షన్ 304(2) బీఎన్ఎస్ కేసు వివరాల ప్రకారం , 2026 జూలై 12న బీబీనగర్‌కు చెందిన కుక్కడువు అందాలు (65) తన భర్తతో కలిసి ఇంటి వద్ద ఉండగా , ద్విచక్రవాహనం పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు మేము ప్రభుత్వ ప్రతి నిధులమని పరిచయం చేసుకుని, "ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పథకానికి సంబంధించిన ఫోటోను అప్లోడ్ చేయాల్సి ఉంది" అంటూ నమ్మించారు. ఫోటో తీసేందుకు మెడలో ఉన్న బంగారు మంగళ సూత్రాన్ని తొలగించాలని చెప్పడంతో బాధితురాలు దానిని తీసి తన భర్తకు ఇచ్చింది. అదే సమయంలో నిందితులు బాధితురాలిని తోసివేసి , ఆమె భర్త చేతిలో ఉన్న సుమారు మూడు తులాల తాళిబొట్టును అపహ రించి ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బీబీనగర్ పోలీసులు , విశ్వసనీయ సమాచారం మేరకు 2026 జూలై 26న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు.



అరెస్టైన నిందితులు:-
1:- సింహాద్రి గంగాధరప్ప (22) , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , సత్యసాయి జిల్లా.
2:- జంగాల శివరాజ్ (38) , కర్ణాటక రాష్ట్రం, చిక్కబళ్లాపూర్ జిల్లా.

నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నవి:-
30 గ్రాముల బంగారు మంగళసూత్రం , ఎన్ఎస్ 200 పల్సర్ మోటార్ సైకిల్ , ఐఫోన్ మొబైల్ ఫోన్

నిందితుల మోసం చేసే విధానం ఇలా...
నిందితులు ప్రధానంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని , ప్రభుత్వ ఉచిత బియ్యం , పెన్షన్ , కేవైసీ లేదా ఇతర సంక్షేమ పథకాల పేరుతో నమ్మకం కల్పించి , ఫోటో తీసేందుకు బంగారు గొలుసు లేదా మంగళ సూత్రం తీసేయాలని చెప్పి , ఆభరణాలను అపహరించి పరారయ్యే వారని దర్యాప్తులో వెల్లడైంది. అలాగే , నిందితులపై ఆంధ్రప్రదేశ్ లోని లేపాక్షి , పెనుకొండ , గోరంట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఆస్తి నేరాలకు సంబంధించిన కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసును ఛేదించడంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి , ఎస్ఐ ఎన్. రమేష్ , హెడ్ కానిస్టేబుల్ బి. అంజయ్య , పోలీస్ కానిస్టేబుళ్లు పి. శ్రీనివాస్ , జి. జనార్ధన్ , అలాగే భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కొండారెడ్డి , రమేష్ విశేష కృషి చేశారు.



ప్రజలకు పలు సూచనలు...
యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజలను అప్ర మత్తంగా ఉండాలని కోరుతున్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఇంటికి వచ్చే గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దు. బంగారు ఆభరణాలను ఎవరికీ అప్పగించవద్దు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని సూచించారు.

# ప్రస్తుత వర్షాకాలం సీజనల్ లో డెంగ్యూ, మలేరియా ప్రబల కుండా ప్రత్యేక దృష్టి పెట్టాము

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్




**మేడ్చల్ మల్కాజిగిరి** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ సోమవారం నాడు చర్లపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలు, రికార్డుల పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులను పరిశీలించిన డీఎంహెచ్‌వో, నమోదు చేస్తున్న వివరాలు కచ్చితంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య శాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పోర్టల్లలో నమోదు చేసి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.అనంతరం వ్యాక్సిన్ల నిల్వ కోసం వినియోగిస్తున్న ఐఎల్ఆర్ రిఫ్రిజిరేటర్‌ను తనిఖీ చేసి, వ్యాక్సిన్లకు అవసరమైన ఉష్ణోగ్రత నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. వ్యాక్సిన్ల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వొద్దని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని డా. ఆనంద్ సూచించారు. జ్వరాల సర్వేలు ముమ్మరం చేయడంతో పాటు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఎక్కడైనా జ్వర కేసులు గుర్తించిన వెంటనే ఫాలోఅప్ చేసి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించేలా మందులు, అవసరమైన సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య సిబ్బందికి తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ పేర్కొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో బడుగులు రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి.

- పలాస కేంద్రంగా ఒడిశాకు తరలి పోతున్న రేషన్ బియ్యము
- ఇక్కడ ఓ సూరీడే ప్రధాన సూత్రం దారుడు
- రోజు లక్షల్లో అక్రమ రైస్ బిజినెస్ సాగుతుంది
- పట్టించుకొని రెవిన్యూ అధికారులు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో రేషన్ బియ్యం భారీగా పక్కదారి పడుతోంది. లబ్ధిదారుల నుంచి వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి బయట మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా పలాస నియోజక వర్గము లోని రేషన్ బియ్యము నల్ల బజారులో అమ్మకాలు చేస్తున్నారు. అక్రమంగా ఒడిసా కు తరలి పోతున్నాయి. గ్రామాల్లో చిరు వ్యాపారుల ద్వారా సేకరణ రీ పాలిష్ చేసి 'లెవీ' ద్వారా తిరిగి ప్రభుత్వానికి అప్పగింత తగ్గని మిల్లర్ల మాయాజాలాలు అంతంతమాత్రంగా అధికారుల తనిఖీలు

జిల్లాలో పలాస బియ్యం భారీగా పక్కదారి పడుతోంది. లబ్ధిదారుల నుంచి వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి బయట మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారుల నుంచి మిల్లర్లు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయడం... రీ పాలిష్ చేసి తిరిగి ప్రభుత్వానికే అండగట్టడం ఏళ్లుగా జరుగుతున్న తంతే. ఈ పరిస్థితిని కట్టడి చేయడానికి కొత్త విధానాలు వచ్చినా వాటినీ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. నిర్దేశించిన లెవీ లక్ష్యాన్ని 'రీ పాలిష్' బియ్యంతోనే పూర్తిచేస్తున్నారు.




జిల్లాలో కొందరు మిల్లర్లు ఎప్పటిలాగే పెడదారిని వీడడం లేదు. కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సివిల్ సప్లయ్స్ అధికారులు, గిడ్డంగుల వద్దనున్న క్వాలిటీ కంట్రోల్ అధికారుల సాయంతో తతంగాన్ని పూర్తి చేస్తున్నారు. ముఖ్యంగా నెల్లిమర్ల, గజపతినగరం నియోజకవర్గాల పరిధిలోని మిల్లులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ బియ్యం రీ సైక్లింగ్‌లో పెద్ద మాఫియానే నడుస్తోందనీ ఇక్కడ చర్చ జరుగుతుంది. ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో అక్రమ రేషన్ బియ్యం అమ్మకాలు పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..







# ప్రభుత్వ పాఠశాలలో కి శే క్రిష్ణమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



**బెజ్జంకి, జూలై 27 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుండారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కి శే క్రిష్ణమ్మ జ్ఞాపకార్థం, వారి కుమారులు పత్తి శేఖర్, వెంకటేష్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య మాట్లాడుతూ, తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందించడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్ నీనో ప్రభావం వల్ల వర్ష భావ పరిస్థితుల దృష్ట్యా వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి.

**మఠంపల్లి జూలై 27 (ప్రజావాణి) :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవి, ఎంపీడీవో సుమంత్, తాహశీల్దార్ హిమబిందు, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగినటువంటి సర్వసభ్య సమావేశంలో ఎల్ నీనో లో ప్రభావం వల్ల వర్ష భావ పరిస్థితుల దృష్ట్యా వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల్లో భాగంగా అరుతడి పంటలైన కందులు, పెసలు, మినుములు, జొన్నలు, వేరుశనగలు, ఉద్యాన పంటలైనటు వంటి కూరగాయలు, పండ్లు, పూల తోటలు, మునగ తోటలు, ఆయిల్ పామ్ పంటలు వేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ఈ ప్రత్యామ్నాయ పంటలకు ఉద్యానవన శాఖ నుంచి అందిస్తున్నటువంటి వివిధ రకాల రాయితీ పథకాల గురించి వివరించడం జరిగింది. కూరగాయ పందిరిలకు, డ్రిప్పు, స్ప్రింక్లర్స్ కు, కూరగాయ విత్తనాలకు, నారుకు అందిస్తున్న వివిధ రకాల రాయితీలను ఉపయోగించుకొని అధిక దిగుబడులు పొందవలని కోరారు. అలాగే వి.బి.జి రామ్జి పథకంలో భాగంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పాంట్స్, బోర్ వెల్స్, ఓపెన్ వెల్స్ లకు సంబంధించిన పథకాలను గ్రామస్థాయిలో తీర్మానం చేసి ఉపయోగించుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ రవి నాయక్, మండల పరిషత్ అధికారి సుమంత్ రెడ్డి, మండల తాసిల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన విస్తరణాధికారి షేక్ ఇస్మాయిల్, ఏపీఎం స్వరూప, ఏపీవో ఉమా, ఎంపీఓ నవీన్, సీసీ సందీప్, పంచాయతీరాజ్ మరియు నీటిపారుదల ఏఈ, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు సెక్రటరీలు పాల్గొనటం జరిగింది.



# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఐడెంటిటీ కార్డులు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షులుఎక్కటి సంజీవరెడ్డి
- జమ్మికుంట పట్టణంలో పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో

**జమ్మికుంట జూలై 27 (ప్రజావాణి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ టి యు ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు డా చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్, జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారుతెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటైన కే.కే. కమిటీ తెలంగాణ అమరజ్యోతి వేదికగా ఈ నెల 8 నుంచి 22 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు వివిధ జిల్లాల ఉద్యమకారులతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారుఈ నెల 20న జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తరఫున కే.కే. కమిటీ ముందు పలు కీలక డిమాండ్లను ఉంచినట్లుపేర్కొన్నారుతెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని



అధికారికంగా గుర్తించి ఉద్యమకారుల ఐడెంటిటీ కార్డులు హెల్త్ కార్డులు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు కల్పించిన గుర్తింపు సంక్షేమాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అమలు చేయాలని కోరారుతెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన వారు జైలు శిక్షలు అనుభవించిన వారు ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన సంక్షేమం కల్పించేలా ముఖ్యమంత్రి వెంటనే కే.కే కమిటీకి స్పష్టమైన ఆదేశాలుజారీచేయాలని విజ్ఞప్తిచేశారుత్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్



ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యమకారుల సమస్యలు డిమాండ్లపై వినతిపత్రం సమర్పించనున్నట్లు ఎక్కటి సంజీవరెడ్డి వెల్లడించారుఈ సమావేశంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే రమేష్ రెడ్డి రచ్చ గణేష్ పతకాల ఓదెలు కొంగరి రవీందర్ ఎభూషి ఓదెలు బిట్ల రమేష్ మంకాలి రమ రావుల రాజబాబు ఎజ్జ తిరుపతి కంకణాల సమ్మిరెడ్డి ఏగీత కొమురయ్య పోచాల వెంకన్న బొలవెన ఎర్రయ్య బండారి సమ్మయ్య కునమల్లా రాజేందర్ సీమంతుల మల్లేశం కామిశెట్టి పాపయ్య గుడికందుల రాజయ్య యామ శ్రీనివాస్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు

# దౌల్తాబాద్‌లో అత్యాధునిక CURL ఫిట్నెస్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి







**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దౌల్తాబాద్ కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన CURL ఫిట్నెస్ జిమ్ను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఫిట్నెస్‌తో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక ఫిట్నెస్ కేంద్రాలు యువతలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జిమ్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

# రెండేళ్ల పాలనపై ప్రజల హర్షాతిరేకాలు

- ఎమ్మెల్యే దగ్గుపాటికి తొలిరోజు అనూహ్య స్పందన
- ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- భారీ గజమాలతో స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**అనంత పురం జూలై 27 మన ప్రజా వాణి** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. అనంతపురం నగరంలోని పాతూరులోని కనకదాసు విగ్రహం వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కూటమి పార్టీల నాయకులలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారీ గజమాలతో ఆయన్ని సత్కరించారు. అనంతరం ఆయన అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందాయి.. నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి మీ స్పందన ఏంటన్నది ఎమ్మెల్యే దగ్గుపాటి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన రెండేళ్లలో చేసిన కార్యక్రమాల గురించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. గొడ్డలి పార్టీ పాలనలో జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోతే ఏడాదిలోపే మళ్ళీ



రాష్ట్రాన్ని గాడిలో పెట్టినట్లు వివరించారు. రెండేళ్లలోనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. మొదటి ఐదు సంతకాల్లోనే మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల యాక్ట్ రద్దు, యువతకు నైపుణ్యాలు పెంచే కార్యక్రమం వంటి హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు 15వేలు, అన్నదాత సుఖీభవ అమలు చేశారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చామని.. జగన్ రెడ్డి పుస్తకాలు, బెల్టులపై తన పేర్లు వేసుకుని తుగ్లక్ మామయ్యగా మారాడని విమర్శలు చేశారు. గతంలో హంద్రీనీవా ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. దానిని పూర్తి చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1800 క్యూసెక్కులు ఉన్న ప్రవాహాన్ని 3500కోట్లు ఖర్చు పెట్టి 100 రోజుల్లోనే 3800క్యూసెక్కుల పెంచారన్నారు. ఇటు తమిళనాడు బార్డర్ లో ఉన్న కుప్పానికి అటు కర్ణాటక బార్డర్ లో ఉన్న మడకశిర వరకు నీరు తీసుకెళు_న్నారన్నారు. 350కోట్లతో రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు



ఇచ్చారన్నారు. ఈ రెండేళ్లలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలు ఏమంటున్నారో వైసీపీ నాయకులు వచ్చి తెలుసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, బిజెపి నాయకుడు అశోక్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, డివిజన్ ఇంచార్జ్ కుళ్ళాయిస్వామి, టిడిపి జిల్లా కమిటీ నాయకులు కొనంకి గంగారాం, కంఠాదేవి, దబ్బర కుమారస్వామి నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, బెస్త పవన్ కుమార్, పోతుల లక్ష్మీనరసింహులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి నాయకులు పావురాల శేఖర్, సుంకన్న, సింగవరం రవి, తోండపునాటి రమేష్, నెట్టెం బాలకృష్ణ, రాయల్ మధు, చేపల హరి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎస్ ఐ ఆర్ ంఅతీ ప్రక్రియ ఎంతో కీలకం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి



**ప్రజావాణి శాయంపేట** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బీజేపీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా జన్నే మొగిలి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, జాబితాలో ఉన్న తప్పులను సరిచేయడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం, పేరు, చిరునామా తదితర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయడంజరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండాఅధికారులు బిఎల్ ఓలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని జన్నే మొగిలి కోరారు. అదే సమయంలో అర్హత లేని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. ప్రజలు కూడా ప్రక్రియపై అవగాహన కలిగి తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కోసం బీజేపీ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకరిస్తారని జన్నే మొగిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చ జిల్లా నాయకులు లడే శివ సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, బూత్ అధ్యక్షులు, కదారి చంద్రమౌళి,బాసాని నవీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది త్వరగా కోలుకోవాలి: పాపయ్యపేటలో బిఆర్ఎస్ శ్రేణుల పూజలు

**చెన్నారావుపేట జూలై 27 ప్రజావాణి** హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కాంక్షిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు దేవుణ్ణి వేడుకున్నాయి. ఆదివారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట హనుమాన్ ఆలయంలో సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, గుర్రం రవి, బండి రమేష్, మరపల వీరాస్వామి, కంచ కుమార స్వామి, బర్ల యాకయ్య,మరాఠి కట్టయ్య, మండల వీరాస్వామి, శ్రీశైలం, కత్తి స్వామి, మేడి సుధాకర్, మహేందర్, మొర్రి శ్రీను, అన్న రాజు, బౌతు రాజు, మరపల అశోక్, చిట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# 'నేను సైతం' లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ జులై 27 (ప్రజావాణి):**సమాజంలో నేరాల నియంత్రణకు పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని వెల్గటూర్ ఎస్ఐ పి ఉదయ్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కె పురుషోత్తం రెడ్డి సూచనలతో,ధర్మపురి సీఐ ఎ రాంనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నేర నియంత్రణే లక్ష్యంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 'నేను సైతం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్గటూర్ గ్రామంలోని బాలాజీ కిరాణా స్టోర్ యజమానుల సహకారంతో, వారి దుకాణం ఎదుట రహదారి స్పష్టంగా కనిపించే విధంగా రెండు నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రతి వ్యాపార సంస్థ, వాణిజ్య సముదాయ దుకాణ యజమానులు తమ షాపుల ఎదుట రోడ్లు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని,వీటి ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే కాకుండా, నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. పోలీసు శాఖ చేపడుతున్న "నేను సైతం" కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్ఐ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ ఉపాధ్యక్షునిగా సురభి నరసయ్య



**కోదాడ జూలై 27,ప్రజావాణి :** కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో కోదాడలో 32 సంవత్సరాలు గురుస్వామిగా ఉంటూ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషిస్తూ గత 25 సంవత్సరాలుగా దేవాలయ కమిటీ లో సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసినటువంటి మన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సురభి నరసయ్య కు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వామివారి సేవలో మునుముందు ఎంతో ఉన్నతమైనటువంటి పదవులు అలంకరించాలని అయ్యప్ప స్వామిని కోరుకుంటున్నానని ఆలేటి సత్యనారాయణ గురు స్వామి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

- ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు వెల్లడి



**చిలుకూరు జూలై 27: (ప్రజావాణి):**మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు విలేకరులకు తెలిపారు. భూగర్భ జలమట్టాల పెంపే లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, వ్యవసాయ శాఖపై సమీక్ష, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖపై సమీక్ష, వైద్య, ఆరోగ్య శాఖ పై సమీక్ష, గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖపై సమీక్ష, వర్షపు నీటిని పొదుపుగా వాడుకునేందుకు చేపట్టాల్సిన వివిధ రకాల నీటి సంరక్షణ చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు ఇవి ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. మండల పరిషత్ ప్రత్యేక అధికారి వారి అనుమతితో ఇతర అంశములపై, ఈ అవగాహన కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకేపీ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ (పీఆర్) శాఖల అధికారులు అలసత్వం వహించకుండా తప్పనిసరిగా సమావేశానికి రావాలని సూచించారు.

# విద్యాహక్కు చట్టం అమలు చేయాలని విద్యార్థుల భారీ ర్యాలీ

- పుంగనూరులో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన






**మన ప్రజావాణి పుంగనూరు, జూలై 27** విద్య ప్రతి చిన్నారికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ–2009)ను ఆంధ్రప్రదేశ్‌లో తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పుంగనూరులో భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వేలాది మంది విద్యార్థులు, యువత, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పట్టణ ప్రధాన వీధుల గుండా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు నాయకులు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం ర్యాలీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ యు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యాహక్కు చట్టం ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు చట్టాన్ని కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా కచ్చితంగా అమలు చేయాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

- జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా ...
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే మంత్రి లకు వినతి పత్రాలను అందజేసిన టీడబ్ల్యూజేఎఫ్ ....







**ప్రజావాణి జూలై :27 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీకి తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే.రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభరావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

- పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి
- మండలంలోనీ ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తొర్రూర్ జూలై 27(ప్రజావాణి)**గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని, పలు గ్రామాలలో శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, తొర్రూర్ మండలంలోని, గుడిబండ తండా, నాంచారి మడు, వెలి కట్టే, పెద్ద మంగ్య తండా, వెంకటాపురం, అమర్ సింగ్ తండా, దుబ్బ తండా, చీకటాయపాలెం, పత్తేపురం, పోలేపల్లి, ఎస్ వి కే తండా, గుర్తురు,కానాపురం,అచ్చు తండ, కొమ్మనపల్లి తండా గ్రామాలలో, 5 కోట్ల 7లక్షల, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.వీటిలో గ్రామపంచాయతీ భవనాలు, వివో భావన, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, శ్రీకారం చుట్టడం జరిగిందని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకై లక్ష్యంగా పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిరంతరం కృషి చేస్తున్నాడని, గ్రామీణ ప్రజల యొక్క జీవనస్థితిగతులు, మారితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రహించి గ్రామీణ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగానే, పేదలకు సన్న బియ్యం, రేషన్ కార్డులు, రైతు భరోసా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావున గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క సంక్షేమ ఫలాలను ఎలాంటి పైరవీకారులు లేకుండా ప్రజలు సంక్షేమ ఫలాలను ఏదేచ్ఛగా అనుభవిస్తున్నారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను, అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ జాక్కా మహబూబ్ రెడ్డి, మండల అధ్యక్షులు మొత్కూరి రవీంద్ర చారి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు, వాడు కౌన్సిలర్, ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం!

- తక్కువ నీటితో ఎక్కువ లాభాలు.






**కేసముద్రం జూన్27, ప్రజావాణి.**వానలు తక్కువగా ఉన్నాయని నాట్లు పడలేదని ఏమాత్రం బెంగపడకండి రైతన్నలారా! ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని, తక్కువ నీటితోనే చేతికొచ్చే ఆరుతడి పంటల సాగుతో లాభాలు అర్జించేలా మన ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు సరికొత్త ప్రణాళికతో మీ ముందుకు వచ్చారు. కేసముద్రం రైతు వేదికలో నేడు అత్యంత ఘనంగా విత్తన మేళా ప్రారంభమైంది. ఈ మేళా జూలై 29 వరకు మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది.

రైతులకు అందుబాటులో ఉన్న నాణ్యమైన విత్తనాలు:

ప్రస్తుత కరవు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా వ్యవసాయ అధికారులు రైతు వేదికలో నాణ్యమైన ఐడి పంటల విత్తనాలను సిద్ధంగా ఉంచారు.పెసర విత్తనాలు– 7 క్వింటాలు,కంది విత్తనాలు– 4 క్వింటాలు.

అధికారుల అమూల్యమైన సూచనలు:

ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉంది. కాబట్టి వరి లాంటి ఎక్కువ నీరు కావలసిన పంటల జోలికి వెళ్లి పెట్టుబడి నష్టపోవద్దు. దానికి బదులుగా తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో పండే పెసర, మినుము, కంది వంటి ఆరుతడి పంటలను సాగు చేయండి. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని ఉపయోగించుకుని, సకాలంలో నాణ్యమైన విత్తనాలను పొంది లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయండి అని ఆత్మీయంగా విజ్ఞప్తి చేశారు.ఈ ప్రారంభోత్సవంలో కేసముద్రం వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని అధికారుల సూచనలను రైతులందరూ పాటించాలని కోరారు. కాబట్టి కేసముద్రం పరిసర ప్రాంతాల రైతులారా.. ఆలస్యం చేయకుండా వెంటనే రైతు వేదికను సందర్శించండి, నాణ్యమైన విత్తనాలను తీసుకెళ్లి మీ పొలాల్లో బంగారాన్ని పండించండి!


# మిరుదొడ్డి రైతు వేదికలో మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** మిరుదొడ్డి రైతు వేదికలో మండలానికి చెందిన సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు ఆజూ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు కలిసి మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా సర్పంచులను, అధికారులను అడిగి తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండలంలో ఎక్కువ భూములు కలిగిన రైతులను గుర్తించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని, రైతులకు అవసరమైన అవగాహన కల్పించి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతుల ఆదాయం పెరిగే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు తప్పనిసరిగా ఏబీ స్విచ్ లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట చిన్న, పెద్ద విద్యుత్ స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే పది రోజుల్లో తాను స్వయంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి పనులను పరిశీలిస్తానని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీరు వృథా కాకుండా లీకేజీలను వెంటనే మరమ్మతు చేసి అన్ని నల్లాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దుబ్బాక నియోజకవర్గానికి 66 రోడ్లకి ప్రతిపాదన ఇస్తే 22 రావడం బాధాకరం. మిగిలిన రోడ్ల పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్త రోడ్లకు కూడా వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు కూడా సరైన రహదారులు లేవని సర్పంచులు తెలియజేయడంతో వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యాశాఖపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే గారు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన ఆహారం, తాగునీరు,మరుగుదొడ్లు, వసతి గదులు,కిచెన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విధులకు క్రమం తప్పకుండా హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. "విద్యార్థుల ఆరోగ్యం, విద్యే మన భవిష్యత్తు" అని పేర్కొంటూ వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అనేక గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భవనాలు లేని గ్రామాల్లో ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములను గుర్తించి వెంటనే అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మండల ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో లేక ప్రజలు, ముఖ్యంగా గర్భిణీ మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచులు తెలిపిన విషయాన్ని ఎమ్మెల్యే గారు సీరియస్‌గా తీసుకున్నారు. వెంటనే వైద్యులను నియమించి 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ నిల్వ ఉంచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్య చర్యలు చేపట్టాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తిగా పారదర్శకంగా అమలు చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ఏమాత్రం సహించబోమని, ప్రజల సమస్యల పరిష్కారమే అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రతి శాఖ అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, రాబోయే రోజుల్లో తాను స్వయంగా గ్రామాల వారీగా పర్యటించి పనుల పురోగతిని పరిశీలిస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# అబ్దుల్ కలాం ఆశయాలు నేటి యువతకు ఆదర్శం: గూడెం మహిపాల్ రెడ్డి

- పటాన్చెరులో మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళులు





**పటాన్చెరు, జూలై 27 (ప్రజావాణి):** భారతదేశ మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పటాన్చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అత్యంత సామాన్య కుటుంబం నుంచి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించి, రక్షణ రంగంలో విశిష్ట సేవలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేసే లక్ష్యంతో కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలో సొంత నిధులతో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు.ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సమాజాన్ని వేధిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, అశోక్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జైపూర్‌లో 'జలసిరి' పనులపై అవగాహన సదస్సు

- రెండు రోజుల్లో గ్రామ సభల నిర్వహణకు ఆదేశం



**జైపూర్, జూలై 27,ప్రజావాణి:** ఉమ్మడి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక రైతు వేదిక భవనంలో సోమవారం మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో "వికసిత్ భారత్ – గ్రామీణ ఉపాధి, జీవనోపాధి హామీ చట్టం" "జలసిరి" పథకాలపై మండల స్థాయి సిబ్బందికి ఒక రోజు అంతర్జాల (ఆన్‌లైన్) శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ జి.సత్యనారాయణ, ఎం.పి.ఓ బాపురావు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో భూగర్భ జలాల పెంపకానికి గానూ వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు, బోరు బావుల పునరుజ్జీవన పనులు, వర్షపు నీటి నిల్వ నిర్మాణాల కొరకు ప్రదేశాలను తక్షణమే గుర్తించి, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నీటి సంరక్షణ పనులపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి, స్థలాలను ఖరారు చేయడానికి రాబోయే రెండు రోజుల్లోగా అన్ని గ్రామాల్లో 'గ్రామ సభలు'నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను యుద్ధప్రాతిపదికన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ బాలయ్య,ఈసీ రాజమౌళి, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు గాయత్రి, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక క్షేత్ర సహాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టణ సింగరేణి యువ కార్మికుడి అరుదైన ఘనత

- 25 వేల కిమీ బైక్ యాత్ర....4 చార్‌ధామ్‌లు.. 12 జ్యోతిర్లింగాలు.. 18 శక్తిపీఠాల దర్శనం
- యాత్ర పూర్తి చేసుకొని వచ్చిన తెలుగు ట్రావెలర్ హరీష్ కు ఘన స్వాగతం





**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 27** సింగరేణి ఏరియాలోని శాంతిఖని గనిలో పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన తెలుగు ట్రావెలర్ హరీష్ అఖిల భారత బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి, సోమవారం స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ యాత్రలో హరీష్ హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ పై సుమారు 100 రోజుల్లో 25 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించడం విశేషం. హరీష్ తన ద్విచక్ర వాహనంపై దేశంలోని నాలుగు చార్ ధామ్ లు, 12 జ్యోతిర్లింగాలు, 18 శక్తిపీఠాలను దర్శించుకోవడం తోపాటు అనేక చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వారసత్వ ప్రాంతాలు, ప్రకృతి అందాలను సందర్శించారు. దేశ వైవిధ్యం, సంస్కృతి, ఆధ్యాత్మిక సంపద, పర్యాటక విశేషాలను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో తన తెలుగు ట్రావెలర్ హరీష్ యూట్యూబ్ ఛానల్ తో యాత్ర విశేషాలను నిరంతరం ప్రజలతో పంచుకున్నారు. సాధారణ మోటార్ సైకిల్ పై దేశవ్యాప్తంగా వేల కిలోమీటర్లు ప్రయాణించి, ఈ అరుదైన యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. యువత దేశాన్ని స్వయంగా సందర్శించి,తెలుసుకోవాలనే ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చుననే సందేశాన్ని హరీష్ తన యాత్రతో చాటిచెప్పారు. అఖిల భారత బైక్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు స్వగ్రామమైన పట్టణానికి చేరుకున్న హరీష్ కు స్థానిక ప్రజలు, అభిమానులు, స్నేహితులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. హరీష్ సాధించిన ఈ విశిష్ట ఘనతపై పలువురు ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, ప్రయాణికులు, సామాజికవేత్తలు అభినందనలు తెలియజేస్తూ, పట్టణానికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన హరీష్ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలి

- రైతులకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు
- జిల్లా వ్యవసాయ అధికారి ఈ సురేఖ



**మన ప్రజావాణి మందమర్రి రూరల్:- జూలై 27** రైతులు తక్కువ వర్షపాతం ఆధారంగా చెరువుల కింద వరి సాగు చేయకుండా, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ సురేఖ సూచించారు. సోమవారం మండలంలోని సండ్రోన్ పల్లి రైతువేదికలో నిర్వహించిన రైతువేదికలలో విత్తనమేళా – రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసమావేశంలో రైతులకు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పులు, వాటి కారణంగా వ్యవసాయంపై కలిగే ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ, రైతులు కంది, మినుము, పెసర, నువ్వులు, జొన్న వంటి పంటలు వేయడం వల్ల తక్కువ వర్షపాతం వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చునని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఆదాయాన్ని స్థిరీకరించుకోవచ్చునని తెలిపారు. రైతువేదికలలో తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కంది, పెసర విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈసందర్భంగా రైతులకు ఎరువుల యాజమాన్యం, దఫా దఫాలుగా ఎరువులు వాడటం వల్ల కలిగే లాభాలు, నానో యూరియా, నానో డిఏపి ఉపయోగాలు, ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఎరువుల డీలర్లు ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కిరణ్మయి, ఏఈఓ లు కనకరాజు, రాజశేఖర్, శంకరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల వెంకటేష్, పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో కార్మిక సేవా సమితి రెండవ వార్షికోత్సవ వేడుకలు

- నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 27** ఆటో కార్మిక సేవా సమితి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం పలు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, సమితికి చందాలు అందజేస్తూ సహకరిస్తున్న ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదేవిధంగా వారి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం సమితికి చందాలు అందజేస్తూ సహకరిస్తున్న దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ ను కమిటీ సభ్యులు, దాతలు శాలువాతో ఘనంగా సన్మానించి, వెంకటేష్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్ గంగిపెల్లి అంజి, కోశాధికారి గోశిక ప్రభాకర్, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, ఎండి ఇన్నూస్, నందిపాటి రవి, సలహాదారులు చొప్పరి లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్టల రవి, శ్రీనివాస్, ఇంద్ర మల్లేష్, నారాయణ, చందాదారులు సకినాల శంకర్, పోలు శ్రీనివాస్, పోతుగంటి తిరుపతి, నీరటి శ్రీశైలం, బబ్బెర రవి, పట్నం వెంకటస్వామి లు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 27** పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండల కేంద్రంలోని నేతాజీ నగర్‌లో సోమవారం 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నేతాజీ నగర్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆశయాలు, ప్రజా సంక్షేమం కోసం రూపొందించిన ప్రణాళికలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జి పవన్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పగడాల హరి రాయల్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యం కావడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రతి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి వెళ్లిన ప్రతి ఇంటిలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివప్ప నాయుడు, కార్తీక్, మురళి, ఆదినారాయణ, గణేష్, మల్లికార్జునతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో విద్యుత్ నిర్లక్ష్యం -- గ్రామ ప్రజల్లో భయాందోళనలు

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం** మంచిర్యాల జిల్లా, ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలోని జన్నారం మండలం ధర్మారం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ నిబంధనలను పాటించకుండా ఎక్కడపడితే అక్కడ విద్యుత్ తీగలు వంగి, వేలాడుతూ ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షటే పెట్ ఏడి కార్యాలయ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే సంబంధిత లైన్‌మన్ వెంకటేష్ తన విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. అందువల్ల సంబంధిత విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, జన్నారం మండలంలోని విద్యుత్ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలకు దారితీసే విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో విద్యుత్ అధికారులు సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# డా. కత్తి పద్మారావు ఆశయాలు యువతకు ఆదర్శం

- ఎస్సీ బాలుర వసతి గృహంలో 73వ జన్మదిన వేడుకలు





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 27** ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, రచయిత, దళిత చైతన్యవేత్త డా. కత్తి పద్మారావు 73వ జన్మదిన వేడుకలను చౌడేపల్లి మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ, సమాజంలో కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం, సమానత్వం కోసం డా. కత్తి పద్మారావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. హేతువాదం, భౌతికవాదం, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. బహుజనుల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేసిన మహోన్నత వ్యక్తిగా, యువతకు స్ఫూర్తిదాయకమైన తత్వవేత్తగా ఆయన నిలిచారని అన్నారు.విద్యార్థులు డా. కత్తి పద్మారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆయన రచనలు, ప్రసంగాలు సమాజంలో మార్పునకు దోహదపడే శక్తిగా నిలిచాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బ్యాంకు రెడ్డప్ప, కూరపర్తి శ్రీనివాసులు, చంగల్ రాయుడు, శేఖర్, బస్టాండ్ శేఖర్, ఉత్తరాది హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# మోడ్రన్ కబడ్డీ అండర్ 17 క్యాటగిరిలో ద్వితీయ బహుమతి సాధించిన మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల



**చిలుకూరు జూలై 27(ప్రజావాణి):** కోదాడ పట్టణంలో గల జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన జిల్లా స్థాయి మోడ్రన్ కబడ్డీ అండర్ 17 క్యాటగిరిలో చిలుకూరు మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపించినటువంటి విద్యార్థులను ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్ సి ఓ అయినటువంటి స్వప్న అభినందించారు. ఈ కార్యక్రమం నందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శోభారాణి, ఏటీపీ ఆదినారాయణ, స్కూల్ ప్రిన్సిపాల్ వీరయ్య, స్కూల్ ఏటీపీ బ్రహ్మచారి, పిఈటిలు రాజ్ కుమార్, మట్టయ్య, లెనిన్ పాల్గొన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని కళాశాల యాజమాన్యం పెర్కోన్నారు.

# విబిజిరాంజీ క్షేత్ర సహాయకులకు మూడు నెలలుగా అందని జీతాలు.

- క్షేత్ర సహాయకుల సంఘం మండల అధ్యక్షులు ఎదురుగట్ల రాజేష్.




**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-** మూడు నెలలుగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు వేతనాలు అందడం లేదని క్షేత్ర సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర సహాయకులకు తక్షణమే జీతాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో విజయ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుల సంఘం మండల అధ్యక్షులు ఎదురుగట్ల రాజేష్,ఏపీవో అనిత,ఎంపీడీవో విజయ్ కుమార్ క్షేత్ర సహాయకులు కిరణ్,సంపత్,రాజయ్య, సంతోష్,స్వరూప,చంద్రకళ, సదానందం, దాసకిరణ్, కొమరయ్య,క్రాంతి పాల్గొన్నారు.

# భగవద్గీత 4వ అధ్యాయం పారాయణం చేస్తే పాపాలు తొలగుతాయా రేగి చెట్లుగా మారిన అప్సరసలకు శాపవిమోచనం ఎలా కలిగింది?



: శ్రీకృష్ణ పరమాత్మ మానవాళికి అందించిన దివ్య సందేశం భగవద్గీత. కురుక్షేత్ర సంగ్రామంలో నిర్వేదంతో ఉన్న అర్జునునికి కర్తవ్య బోధ చేస్తూ శ్రీకృష్ణుడు ప్రవచించిన దివ్య ప్రవచనమే భగవద్గీత! భగవద్గీతలోని ప్రతి అక్షరం పుణ్యప్రదమైనదే. విశేషించి గీతలోని నాల్గో అధ్యాయం విశేష ఫలదాయకం. ఘోరమైన శాపాలను కూడా తొలగించే శక్తి ఈ పారాయణకు ఉంది. భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణం వల్ల కలిగే ఫలం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఈ పారాయణం మహిమాన్వితం

భగవద్గీతలోని పరమ పవిత్రమైన నాలుగో అధ్యాయం గురించి, ఈ అధ్యాయం పారాయణ గురించి పద్మ పురాణంలో ఈ విధంగా వివరించి ఉంది. అదేంటో చూద్దాం.

### భరతుని కథ

పూర్వం వారణాసిలోని విశ్వేశ్వరుని ఆలయంలో భరతుడు అనే మహా నీయుడు భగవద్గీత నాలుగో అధ్యాయనాన్ని ప్రతినిత్యం శ్రద్ధాభక్తులతో పారాయణం చేస్తూ ఉండేవాడు. ఆ పారాయణ ఫలంగా అతడు పవిత్రుడై, కష్టనష్టాలను, సుఖదుఃఖాలను సమభావంతో స్వీకరిస్తూ, సమబుద్ధితో అనుభవిస్తూ ఉండేవాడు. ఒకసారి ఆతడికి మహాత్ములను సందర్శించాలనే కోరిక కలిగి వారు నివసించే ప్రదేశాలు వెతుక్కుంటూ పర్యటనకు బయల్దేరాడు.

### కన్యలుగా మారిన రేగుచెట్లు

ఒకరోజు భరతుడు ప్రయాణం చేసే మార్గంలో ఒక చోట సంధ్యా సమయం కాగా అక్కడున్న రెండు పెద్ద రేగి చెట్ల కింద విశ్రమించి, నిత్యం తాను పారాయణ చేసే భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని ప్రతి రోజు మాదిరి పారాయణ చేశాడు. బయల్దేరే సమయంలో తన ముందు రాలిన రెండు రేగి పండ్లను తన సంచిలో వేసుకుని బయల్దేరాడు. అయితే ఇక్కడ ఒక చిత్రం జరిగింది. ఆ రెండు రేగి చెట్లూ ఐదు రోజుల్లో ఎండిపోయాయి. వాటిలోని జీవులు ఒక ఇంట ఇద్దరు బాలికలుగా జన్మించారు. అంతేకాదు వారికి పూర్వ జన్మ జ్ఞానం కలిగింది. ఒకమారు ఏదో పని మీద వెళ్తున్న భరతుడు మరో ఊరిలో ఉన్న వారి ఇంట విడిది చేశాడు. వారు భరతునికి అర్ఘ్యపాద్యాదులిచ్చి తమ పూర్వ జన్మ వృత్తాంతం ఆయనకు ఇలా చెప్పసాగారు.

### కన్యల పూర్వజన్మ వృత్తాంతం

ఒకప్పుడు గోదావరీ తీరాన సత్యతవుడు అనే యోగిపుంగవుడు ఘోర తపస్సు చేస్తూ ఉండేవాడు. ఇంద్రుడు అతడి తపస్సుకు భయపడి తనకు పదవీ భంగం కలుగుతుందేమోనని ఇద్దరు అప్సరసలను ఆ సత్యతవుని తపస్సు భంగం చేయడానికి పంపాడు. తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు వారు సత్యతవుడు తపస్సు చేస్తున్న ప్రదేశానికి చేరుకుని తపస్సుకు భంగం కలిగించేందుకు ప్రయత్నించారు.

### అప్సరసలను శపించిన మహర్షి

అప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా జన్మిస్తారు. మీ వృత్తాంతాన్ని భరతునికి చెప్పి ప్రతి రోజు పారాయణ చేస్తుంటే, క్రమంగా మీరు మీ నిజ స్వరూపాలు పొంది స్వర్గానికి చేరుకోగలరని శాపవిమోచనం వివరించాడు.

భరతునికి ప్రణమిల్లిన అప్సరసలు

అప్పుడు ఆ బాలికలు భరతునితో "ఓ మహానుభావా! మీరు రేగి చెట్లుగా ఉన్న మా నీడన చేరి నాలుగో అధ్యాయం పారాయణ చేశారు. అది విన్న కొద్ది రోజులకు మేము ఆ రూపాన్ని వదలి ఇలా బాలికలుగా మారాం అని చెప్పి ఆయనకు ప్రణమిల్లారు. ఆ తర్వాత వారు నిత్యం భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణ చేసి ఆ పుణ్యఫలంతో తిరిగి అప్సరసలుగా మారి ఇంద్ర లోకం వెళ్లిపోయారు. ఇలా భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని పఠించినవారు మానవులైనా, వృక్షాదులైనా దోష విఅప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా ముక్తి పొందుతారు అని పద్మ పురాణం నాలుగో అధ్యాయాన్ని పారాయణ చేసి సకల శుభాలు పొందుదాం.జై శ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసి చాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

### స్వయంభువుగా కొలువైన పరాశక్తి

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

### ఆలయ స్థల పురాణం

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

### తుఫానుకు కూలిన వేపచెట్టు

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

### బంగారు అడిగళార్

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

### ఆలయ విశేషాలు

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

### అందరికీ ఒకటే దర్శనం

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

### నెలసరి సమయంలోను పూజించవచ్చు

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

### పూజోత్సవాలు

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

### నిత్యాన్నదానం

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

### ఇరుముడి దీక్ష

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

### ఎలా చేరుకోవాలి?

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

### ఓం శ్రీ మాత్రే నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# కోపాన్ని ఆపుకోలేక పిల్లలను కొడుతున్నారా? - ఇలా ట్రై చేయండి!



పిల్లలు అల్లరి చేసినా, ఏదైనా పగలగొట్టిన లేదా పాడు చేసినా మనకు కోపం ముంచుకురావడం ఖాయం. ఒకవేళ చేసింది పెద్ద పొరపాటైతే కేవలం కోప్పడటంతో ఊరుకోకుండా ఒక దెబ్బ కూడా వేస్తాం. ఇంకోసారి అలా చేయకుండా ఉంటారని అనుకుంటాం. కానీ, పిల్లల మీద ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో అలా జరగకుండా ఉండాలంటే, ఇలా ప్రయత్నించి చూడాలని సూచిస్తున్నారు.మీ మాట వినట్లేదా? : పిల్లల్ని మనం ఒక రకంగా గాజు బొమ్మల్లానే పెంచుతాం. కాబట్టే, వాళ్లు వద్దు అని మొరాయిస్తూ ఉన్నా.. మనం మాత్రం వర్షం వస్తోంది జాకెట్ వేసుకో! చలేస్తోంది స్వెటర్ వేసుకో లేకుంటే జ్వరం, జలుబు వస్తాయని బలవంతంగా అయినా వేస్తాం. అయితే, పిల్లలు మనం చెప్పిన మాటలు వినకపోతే.. వదిలేయమంటున్నారు నిపుణులు. వర్షంలో తడిచినప్పుడో లేదా చలివేస్తున్నప్పుడో వాళ్లే మన దగ్గరకు వస్తారట. అప్పుడు చెప్పి చూడమని చెబుతున్నారు. ఎందుకంటే, పరిస్థితి అర్థమవుతుంది కదా వింటారట. అంతేకాదు, పిల్లలు చేసే పనులకు వాళ్లే పర్యవసానం అనుభవించాలనీ అర్థమవుతుందని వివరిస్తున్నారు.యువత నుంచి రాజకీయ నేతలు ఇష్టపడే "లినెన్ ఫ్యాషన్" - ఒరిజినల్ ఎలా గుర్తుపట్టాలో తెలుసుకోండి!'పావుగంట' ఫార్ములా! : కోపమొస్తే చీకటి గదిలో వేయాల్సిన పనిలేదు. ఓ మూల లేదా గదిలో ఎవరితోనూ మాట్లాడకుండా పావు గంట కూర్చోమనండి. గడువు కన్నా ముందే మాట్లాడితే సమయం పెరుగుతుందని చెప్పండి. వాళ్లలోనూ బాధ, కోపం వంటివి ఉంటాయట. అవి ఈ క్రమంలో నెమ్మదిస్తాయంటున్నారు నిపుణులు. పావుగంట పూర్తయ్యాక మీరే నెమ్మదిగా పరిస్థితిని విశ్లేషించి, అర్థమయ్యేలా చెబితే సరిపోతుందట.గోడలపై బొమ్మలు గీస్తున్నారా? : పిల్లలకి ఎన్ని పుస్తకాలైనా ఉండనీ, వారికి గోడలే కనిపిస్తాయి. ఇంకేం, ఉన్న రంగులన్నింటితో బొమ్మలు గీసేస్తారు. కోపంతో వాళ్లపై అరిచినా తుడిచే కష్టం మాత్రం మీకు తప్పదు కదా! అయితే, ఈసారి అలా పాడుచేస్తే వాళ్లనే తుడవమనండి. ఇలా చేస్తే ఇంకోసారి అలా చేయారని నిపుణులు చెబుతున్నారు.మారాం చేసే పిల్లలు : కొంతమంది పిల్లలు అన్నం తిననని మారాం చేస్తే, ఇంకొందరు ప్లేటు తోసేస్తారు. ఇలాంటప్పుడు వాళ్లతోనే నేల, టేబుల్ శుభ్రం చేయించాలంటున్నారు నిపుణులు. ఆ పూటకి బతిమాలి అన్నం పెట్టొద్దని చెబుతున్నారు. వారికి ఆకలిగా అనిపించినప్పుడు వాళ్లే అడుగుతారని తెలియజేస్తున్నారు. అలాగే, బొమ్మ విరగ్గొడితే వెంటనే కొనివ్వడం లాంటివి చేయొద్దట. ఏదైనా పని అప్పగించి, దాన్ని పూర్తి చేస్తేనే కొనివ్వాలని వివరిస్తున్నారు. అయితే, వయసుకి తగ్గవే ఇవ్వాలని తెలియజేస్తున్నారు. కొట్టకుండా, కోప్పడకుండా : టీవీ సమయంలో కోత వేయడం, పిల్లలకు నచ్చిన బొమ్మని మీ అధీనంలో ఉంచుకోవడం ఇలాంటి శిక్షలు వేయొచ్చంటున్నారు నిపుణులు. మళ్లీ వాళ్ల ప్రవర్తన బాగుంటేనే ఇస్తానని చెప్పమని చేస్తే, ఇంకొందరు ప్లేటు తోసేస్తారు. ఇలాంటప్పుడు వాళ్లతోనే నేల, టేబుల్ శుభ్రం ెబుతున్నారు. ఇవీ వాళ్లలో సానుకూల మార్పునే తెస్తాయట. అయితే, పిల్లలు చేసిన పొరపాటును బట్టి ఇలాంటి శిక్షణని ప్లాన్ చేయామని సూచిస్తున్నారు. మీరు కోరుకునేదీ వాళ్లలో మార్పునే కదా! దానికి దీర్ఘకాలం వాళ్లపై ప్రభావం చూపే కోప్పడటం, కొట్టడం వంటివే అవసరం లేదని సలహా ఇస్తున్నారు. ఆలోచన రేకెత్తించే ఇలాంటివీ ప్రయత్నించొచ్చని పేర్కొంటున్నారు.

# వర్షాకాలంలో గ్యాడ్జెట్స్ దెబ్బతినకుండా!




వర్షాకాలంలో తేమ, వర్షపు నీరు కారణంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ దెబ్బతినే ప్రమాదం ఎక్కువ. మొబైల్స్, ల్యాప్?టాప్, టీవీ, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో తేమ చేరితే సర్క్యూట్ బోర్డులపై ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. దీంతో షార్ట్ సర్క్యూట్లు జరిగే ప్రమాదం ఉందట. ఈ క్రమంలో వర్షాకాలంలో గ్యాడ్జెట్స్ పాడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!వానాకాలంలో తేమ అధికం : వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీంతో మొబైల్స్, ల్యాప్?టాప్, టీవీ, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో తేమ చేరే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. దీనివల్ల సర్క్యూట్ బోర్డులపై ప్రభావం పడుతుందట. అలాగే, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు హై వోల్టేజ్ వంటివి కూడా గ్యాడ్జెట్స్?ను ఎఫెక్ట్ చేస్తాయని చెబుతున్నారు. ఒకవేళ వర్షంలో తడిసినప్పుడు గ్యాడ్జెట్లలోకి నీరు చేరితే కాంపోనెంట్స్ తుప్పు పట్టడం, షార్ట్ సర్క్యూట్ అవ్వడం లాంటివి కూడా జరుగుతాయని తెలియజేస్తున్నారు.

ధ్యానంతో దంపతుల మధ్య అనుబంధం! - రోజుకు 10 నిమిషాల పాటు ఇలా చేయండిఎలా జాగ్రత్త పడాలి? : ఒకవేళ స్మార్ట్?ఫోన్స్, ల్యాప్?టాప్??లను బయటకు తీసుకెళ్లే వాటర్ ప్రూఫ్ బ్యాగ్ లేదా కవర్?లో ఉంచాలని చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తడిసిన చేతులతో డివైస్లను ముట్టుకోవద్దని హెచ్చరిస్తున్నారు. తడిగా ఉన్నప్పుడు ఫోన్, ల్యాప్?టాప్?, కెమెరా, బ్యాటరీ ఇలా దేనికి కూడా ఛార్జింగ్ పెట్టొద్దని సూచిస్తున్నారు. వాటిని పూర్తిగా ఆరనిచ్చిన తర్వాతే ఉపయోగించడం లేదా ఛార్జింగ్ పెట్టాలని తెలియజేస్తున్నారు. అయితే, తర్వగా డ్రై అవ్వడానికి హెయిర్ డ్రయర్ వంటివి వాడకూడదని అంటున్నారు. అవసరమైతే సర్వీస్ సెంటర్?కు తీసుకెళ్లడం మంచిదని పేర్కొంటున్నారు.ంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లకు సర్జ్ ప్రొటెక్టర్ యూపీఎస్ లాంటివి ఉపయోగించాలని సూచిస్తున్నారు. భారీగా ఉరుములు వస్తున్నప్పుడు కుదిరితే ప్లగ్స్ తీసేయడం ఇంకా మంచిదని సలహా ఇస్తున్నారు. అలాంటి సమయంలో ఏసీ, గీజర్, వాషింగ్ మిషన్ వాడకపోవడమే మేలట.

శుభ్రం చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి : ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్?ను ఎప్పటికప్పుడు పొడి, మృదువైన క్లాత్?తో శుభ్రం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వెంటిలేషన్ భాగాల్లో దుమ్ము, తేమ, పేరుకుపోకుండా చూసుకోవాలని చెబుతున్నారు. వీలైతే ప్రతి మూడు నాలుగు రోజులకు ఒకసారి క్లీన్ చేయాలని అంటున్నారు. ఉపయోగించకుండా ఇంట్లో పాటించాల్సిన జాగ్రత్తలు : ఎలక్ట్రానిక్ పరికరాలను పొడి ప్రదేశంలోనే ఉంచాలట. కిటికీ, మెయిన్ డోర్స్ ఇలా వర్షం నీరు వచ్చే ప్రదేశాల దగ్గర ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. గదిలో గాలి సరిగా ఆడుతుందో లేదో చెక్ చేసుకోవాలంటున్నారు. ఎందుకంటే, వానాకాలంలో ఉరుములు, మెరుపులు, విద్యుత్ అంతరాయాలు ఎక్కువ ఉంటాయని తెలియజేస్తున్నారు. అందుకే, టీవీ, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లకు సర్జ్ ప్రొటెక్టర్ యూపీఎస్ లాంటివి ఉపయోగించాలని సూచిస్తున్నారు. భారీగా ఉరుములు వస్తున్నప్పుడు కుదిరితే ప్లగ్స్ తీసేయడం ఇంకా మంచిదని సలహా ఇస్తున్నారు. అలాంటి సమయంలో ఏసీ, గీజర్, వాషింగ్ మిషన్ వాడకపోవడమే మూడు నాలుగు రోజులకు ఒకసారి క్లీన్ మేలట.

శుభ్రం చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి : ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్?ను ఎప్పటికప్పుడు పొడి, మృదువైన క్లాత్?తో శుభ్రం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వెంటిలేషన్ భాగాల్లో దుమ్ము, తేమ, పేరుకుపోకుండా చూసుకోవాలని చెబుతున్నారు. వీలైతే ప్రతి మూడు నాలుగు రోజులకు ఒకసారి క్లీన్ చేయాలని అంటున్నారు. ఉపయోగించకుండా ఖాళీగా పెట్టిన కెమెరా, ల్యాప్?టాప్?, ఇతర గ్యాడ్జెట్లను పొడి ప్రదేశంలో ఉంచాలని తెలియజేస్తున్నారు. తేమను తగ్గించడంలో సిలికా జెల్? ప్యాకెట్లు ఉపయోగకరంగా ఉంటాయట.

# సరికొత్త ఓపెనర్స్‌తో బరిలోకి టీమిండియా..?



భారత క్రికెట్ వర్గాల్లో పదిహేనేళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరు ఇప్పుడు మారుమోగుతోంది. జింబాబ్వే టూర్‌లో అదరగొట్టిన ఈ టీనేజ్ సెన్సేషన్‌ను 2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దించాలని మాజీ దిగ్గజం ఫరూఖ్ ఇంజనీర్ సంచలన సూచన చేశారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెంటనే ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది.వన్డే ప్రపంచకప్ 2027 టార్గెట్‌గా టీమిండియా సన్నాహాలు మొదలుపెట్టాల్సిన సమయం వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఫరూఖ్ ఇంజనీర్ చేసిన వ్యాఖ్యలు జాతీయ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం భారత వన్డే జట్టులో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నారు. అయితే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ వ్యూహాన్ని మార్చాలని ఆయన సూచించారు. గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న మాట వాస్తవమే అయినా.. అతడిని నాలుగో స్థానంలో ఆడిస్తే జట్టుకు మరింత మేలు జరుగుతుందన్నది ఫరూఖ్ అభిప్రాయం. గిల్ గాల్లోకి లేపి భారీ షాట్లు ఆడే రకం కాదు.. అతడో పక్కా క్లాస్ ప్లేయర్ కాబట్టి అతనికి మిడిలార్డర్ బాధ్యతలు అప్పగించాలన్నారు.అదే జరిగితే కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి వైభవ్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంటుంది. మైదానంలో ఈ లెఫ్ట్-రైట్ కాంబినేషన్ అద్భుతంగా వర్కవుట్ అవుతుందని ఆయన విశ్లేషించారు. వైభవ్ లాంటి దూకుడున్న ఆటగాడు పవర్‌ప్లేలో ఫీల్డింగ్ గ్యాప్స్ సునాయాసంగా కనుక్కుని బౌండరీలు బాదగలడు. అతడు ఆరంభంలోనే వేగంగా పరుగులు రాబడితే.. మిగతా బ్యాటర్లు కుదురుకుని భారీ లక్ష్యాలను నిర్దేశించడానికి పుష్కలంగా సమయం దొరుకుతుంది. ఫరూఖ్ సూచించిన కొత్త బ్యాటింగ్ లైనప్ ప్రకారం.. రోహిత్, సూర్యవంశీ ఓపెనింగ్ చేస్తే.. పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ తనకిష్టమైన మూడో స్థానంలోనే వస్తాడు. ఆ తర్వాత నాలుగో నంబర్‌లో శుభ్‌మన్ గిల్ వస్తే టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారుతుంది. పటిష్టమైన బేస్ ఏర్పడ్డాక మిడిలార్డర్‌లో గిల్ లాంటి సాంకేతిక నైపుణ్యం ఉన్న బ్యాటర్ ఉంటే జట్టుకు తిరుగుండదని ఫరూఖ్ అంచనా వేస్తున్నారు.ఇటీవలే జింబాబ్వేతో ముగిసిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో వైభవ్ ఏ స్థాయిలో చెలరేగాడో అందరం చూశాం. రెండు అద్భుతమైన హాఫ్ సెంచరీలు సాధించి మొత్తం 151 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సైతం సొంతం చేసుకుని సెలెక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించాడు. ఇలాంటి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కుర్రాడిని వెంటనే వన్డే జట్టులోకి తీసుకోవడానికి ఇదే సరైన తరుణమని మాజీ వికెట్ కీపర్ గట్టిగా చెబుతున్నారు. అతడి వయసు కేవలం 15 ఏళ్లే అయినా.. జాతీయ జట్టు తరఫున మ్యాచ్‌లు గెలిపించేంత ఆత్మవిశ్వాసం ఆ కుర్రాడిలో పుష్కలంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. వన్డేలు, టీ20ల మధ్య పెద్దగా తేడా చూడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.వైభవ్ సూర్యవంశీ ఆటతీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ.. అతడిని క్రికెట్ దిగ్గజం వివ్ రిచర్డ్స్‌తో పోల్చారు. రిచర్డ్స్ ఏ ఫార్మాట్లో ఆడినా బౌలర్లపై విరుచుకుపడేవాడు.. అచ్చం అలాగే వైభవ్ కూడా ఒక జీనియస్ అని కొనియాడారు. షార్ట్ పిచ్ బంతులు పడితే వాటిని కచ్చితంగా సిక్సర్లుగా మలిచే సత్తా ఈ కుర్రాడి సొంతం. అయితే అతడికి అతిగా కోచింగ్ ఇచ్చి సహజ సిద్ధమైన శైలిని నాశనం చేయొద్దని బీసీసీఐకి సూచించారు. పుస్తకాల్లో ఉన్నట్లు కాకుండా తనదైన శైలిలో ఆడే ఈ కుర్రాడికి పదే పదే సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటూ తనను తాను మెరుగుపరుచుకునే లక్షణం అతడిలో ఉందని ప్రశంసించారు.

# వైభవ్ సూర్యవంశీపై వీవీఎస్ లక్ష్మణ్ ప్రశంసలు



జింబాబ్వేతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 49 బంతుల్లో 81 పరుగులు చేసి జట్టు ఘనవిజయంలో కీలక పాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ గెలుచుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన వైభవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కూడా కైవసం చేసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం భారత తాత్కాలిక ప్రధాన కోచ్ వివిఎస్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేవలం 15 సంవత్సరాల వయస్సులోనే వైభవ్ చూపుతున్న ఆత్మవిశ్వాసం, పరిణతి అద్భుతమని కొనియాడిన లక్ష్మణ్, భవిష్యత్తులో అతను మరింత ఎదగడానికి ఓ కీలకమైన సలహా ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీలోని ప్రతిభను బీసీసీఐ రెండున్నర సంవత్సరాల క్రితమే గుర్తించిందని లక్ష్మణ్ వెల్లడించారు. 2024 అండర్-19 ప్రపంచ కప్‌కు ముందు విజయవాడలో జరిగిన క్వాడ్రాంగ్యులర్ సిరీస్‌లో ఇండియా-బి తరఫున వైభవ్ అత్యధిక పరుగులు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచే అతనికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్యాంపుల్లో శిక్షణ ఇస్తూ, అండర్-19 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచేలా తీర్చిదిద్దామని తెలిపారు. వైభవ్ ఒక ఆటగాడిగానే కాకుండా వ్యక్తిగతంగా ఎలాంటి ఆలోచనా ధోరణి కలిగి ఉంటాడో మేనేజ్‌మెంట్‌కు పూర్తిగా తెలుసని లక్ష్మణ్ చెప్పారు. గత ఆరు నెలల కాలంలో వైభవ్ వ్యక్తిగతంగా ఎదిగిన తీరు, ఆటపై అతనికి ఉన్న అవగాహన, మెచ్యూరిటీ లెవల్స్ ఆకాశాన్ని తాకాయని లక్ష్మణ్ ప్రశంసించారు. అందుకే అంతర్జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద బౌలర్లను ఎదుర్కొంటూ ఒత్తిడి సమయాల్లోనూ రాణించగలుగుతున్నాడని చెప్పారు. అయితే వైభవ్ ఇంకా చాలా మెరుగుపడాల్సిన ఏకైక ప్రధాన అంశం అతని ఓవరాల్ ఫిట్‌నెస్ అని లక్ష్మణ్ స్పష్టం చేశారు. అతను ఇంకా 15 ఏళ్ల చిన్న కుర్రాడేనని, రాబోయే రోజుల్లో తన ఫిట్‌నెస్ స్థాయిలను పెంచుకుంటే క్రికెట్ ప్రపంచంలో తిరుగులేని ప్లేయర్‌గా మారతాడని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.ఆటలోని ప్రతి విభాగంలోనూ తానను తాను మెరుగుపరుచుకోవాలనే తపన వైభవ్‌లో స్పష్టంగా కనిపిస్తుందని కోచ్ లక్ష్మణ్ కొనియాడారు. మూడో టీ20 మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో దెబ్బ తగిలి గాయపడినప్పటికీ, మైదానాన్ని వదిలి వెళ్లకుండా జట్టు కోసం ఫీల్డింగ్ కొనసాగించాలని వైభవ్ భావించాడని తెలిపారు. కానీ జట్టు ఫిజియో వచ్చి బలవంతంగా అతనిని బయటకు తీసుకువెళ్లారని చెప్పారు. చిన్న వయసులోనే జట్టు విజయం కోసం అతను చూపించిన ఈ అంకితభావం, పట్టుదల నిజంగా అభినందనీయమని లక్ష్మణ్ ప్రశంసించారు.



## వెయిట్ లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్‌కు రజతం

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ ఖాతాలో ఐదో పతకం చేసింది. వెయిట్‌లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్ సిల్వర్ మెడల్ సాధించింది. సోమవారం జరిగిన మహిళల 53 కేజీల విభాగం వెయిట్‌లిఫ్టింగ్‌లో రెండో స్థానంలో నిలిచిన జ్ఞానేశ్వరికి రజతం దక్కింది. ఈ పోటీలో తొలి స్థానంలో నిలిచిన ఒనోమి ఒమోలోల (నైజీరియా) గోల్డ్ ముద్దాడగా, రెబెక (కెనడా)కు కాంస్యం దక్కింది. ఈ పోటీలో జ్ఞానేశ్వరీ అద్భుత పోరాట పటిమ కనబర్చింది. అయితే కేవలం 7 పాయింట్ల తేడాతో ఆమె స్వర్ణం మిస్ అయ్యింది. స్నాచ్‌లో తొలి రెండు ప్రయత్నాల్లో 82, 85 కేజీల బరువు ఎత్తిని యాదవ్ మూడో ప్రయత్నంలో సక్సెస్‌ఫుల్‌గా 88 కేజీలు ఎత్తింది. ఇక క్లీన్ అండ్ జెర్క్‌లో తొలి రెండుసార్లు 103, 105 కేజీలు ఎత్తగా, చివరి ప్రయత్నంలో 111 కేజీలు బరువుతో సత్తా చాటింది. దీంతో మొత్తం 199 కేజీలతో జ్ఞానేశ్వరి రెండో స్థానంలో నిలిచింది. ఇదే పోటీలో నైజీరియా వెయిట్ లిఫ్టర్ ఒనమి ఒనోమోల స్నాచ్‌లో ఏకంగా 93 కేజీలు ఎత్తింది. ఇక ఇక క్లీన్ అండ్ జెర్క్‌లోనూ సత్తా చాటుతూ 113 కేజీలు ఎత్తింది. మొత్తం స్కోర్ 206 కేజీలు నమోదు చేసిన ఒనోమోల గోల్డ్ మెడల్ పట్టేసింది.

# ఆకట్టుకోలేకపోయిన బాబర్ ఆజం




వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసేసరికి పాకిస్థాన్ 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం 23 పరుగులకు ఔటవ్వగా.. షాన్ మసూద్ 88 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాదాపు మూడేళ్ల విరామం అనంతరం టెస్ట్ క్రికెట్లో పాక్ కెప్టెన్‌గా తిరిగొచ్చిన బాబర్ ఆజం.. బ్యాటింగ్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు రెండో రోజు ఆటలో బాబర్ ఆజం కేవలం 23 పరుగులకే ఔటయ్యాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి పాకిస్థాన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 48 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసి.. ఆతిథ్య జట్టు కంటే ఇంకా 112 పరుగుల వెనుకబడి ఉంది.జులై 2023 తర్వాత తొలిసారిగా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం క్రీజులో మంచి ఫామ్ లో కనిపించాడు. బాబర్ ఆజం తన 38 బంతుల ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు కొట్టాడు. కానీ వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. బాబర్ ఆజం తన చివరి టెస్ట్ సెంచరీని దాదాపు నాలుగేళ్ల క్రితం కరాచీలో న్యూజిలాండ్‌పై సాధించాడు. బాబర్ ఆజం ఇప్పటివరకు 63 టెస్ట్ మ్యాచ్‌లలో 42.49 సగటుతో 4504 పరుగులు సాధించాడు, ఇందులో తొమ్మిది సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కెమర్ రోచ్ బౌలింగ్‌లో ఓపెనర్ అజాన్ ఒవైస్ డకౌట్ అవ్వడంతో పాకిస్థాన్‌కు పేలవమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత మాజీ కెప్టెన్ షాన్ మసూద్, ఇమామ్-ఉల్-హక్(63) రెండో వికెట్‌కు అద్భుతమైన 155 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షాన్ మసూద్ 137 బంతుల్లో 11 ఫోర్లతో 88 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా.. అప్పుడే క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ సల్మాన్ అఘా ఇంకా తన ఖాతా తెరవలేదు. అంతకుముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 311 పరుగుల వద్ద ముగిసింది. వికెట్ కీపర్ షాయ్ హోప్ (92 పరుగులు), కావెమ్ హాడ్జ్ (84 పరుగులు) జట్టును బలమైన స్కోరుకు చేర్చారు. పాకిస్థాన్ తరఫున ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ అలీ అద్భుతంగా బౌలింగ్ చేసి 50 పరుగులకు 4 వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్ 63 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు.

# రాజా ముత్తుపాండికి రజతం



కామన్వెల్త్ గేమ్స్-2026లో భారత వెయిట్‌లిఫ్టర్లు తమ సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన పురుషుల 65 కేజీల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ రాజా ముత్తుపాండి రజత పతకం సాధించాడు. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్ విభాగాల్లో కలిపి 286 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు. దీంతో గ్లాస్గోలో భారత్‌కు ఆ రోజే వెయిట్‌లిఫ్టింగ్‌లో మూడో పతకం లభించింది. తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల రాజా ముత్తుపాండి స్నాచ్‌లో 126 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. రెండు విభాగాల్లో కలిపి 286 కేజీల మొత్తం బరువుతో రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. విభాగంలో మలేషియాకు చెందిన అజ్నిల్ బిన్ బిడిన్ మహ్మద్ మొత్తం 299 కేజీలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డుతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణాన్ని గెలుచుకున్న ఘనత కూడా అతని ఖాతాలో చేరింది. రాజా ముత్తుపాండి విజయానికి వెనక సుదీర్ఘ పోరాటం ఉంది. 2019లో మోచేతి లిగమెంట్‌కు తీవ్రమైన గాయం కావడంతో అతని కెరీర్ సంక్షోభంలో పడింది. అనంతరం కరోనా మహమ్మారి కారణంగా పునరావాస ప్రక్రియ కూడా దెబ్బతింది. అంతేకాకుండా కొత్త బరువు విభాగాలకు మార్పు, భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ జెరెమీ లాల్‌రిన్నుంగా ఎదుగుదలతో 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక కాలేకపోయాడు. అయితే 65 కేజీల విభాగం ప్రవేశపెట్టిన తర్వాత మళ్లీ జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. 2025 ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 299 కేజీలు ఎత్తి తొమ్మిదో స్థానంలో నిలవడం అతనికి ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తూ కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ విజయాన్ని తల్లిదండ్రులు, కోచ్ విజయ్ శర్మకు అంకితం చేస్తానని రాజా ముత్తుపాండి తెలిపాడు. అయితే స్వర్ణ పతకాన్ని అందుకోలేకపోవడం తనకు నిరాశ కలిగించిందని తెలిపాడు. కోచ్ తనపై పూర్తి విశ్వాసం ఉంచారని, కానీ ఆశించిన స్థాయిలో ప్రదర్శన ఇవ్వలేకపోయానని అన్నాడు. అయితే ఈ పోటీ నుంచి నేర్చుకున్న పాఠాలతో మరింత కష్టపడి శిక్షణ తీసుకుని భవిష్యత్తులో స్వర్ణం సాధించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశాడు. ఆదివారం భారత పతకాల ఖాతాలో చేరిన మూడు పతకాలు కూడా వెయిట్‌లిఫ్టింగ్ నుంచే రావడం విశేషం. అంతకుముందు మహిళల 48 కేజీల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. అలాగే పురుషుల 60 కేజీల విభాగంలో చనాంబం రిషికాంతా సింగ్ రజత పతకం సాధించి భారత్‌కు మరో విజయాన్ని అందించాడు. దీంతో వెయిట్‌లిఫ్టింగ్ మరోసారి భారత పతకాల వేటలో కీలక పాత్ర పోషించింది.మరోవైపు బాక్సింగ్‌లో భారత్‌కు తొలి నిరాశ ఎదురైంది. పురుషుల విభాగంలో పోటీపడిన ఆదిత్య ప్రతాప్ యాదవ్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ఉగాండాకు చెందిన నుహు బట్టే చేతిలో 3-2 తేడాతో ఓడిపోయాడు. దీంతో గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సింగ్ జట్టుకు తొలి ఓటమి నమోదైంది.



## ఇషా సింగ్ పసిడి గురి

- మను భాకర్‌కు కాంస్య పతకం
- ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్

హాంగ్జౌ (చైనా) : భారత స్టార్ షూటర్, తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ మరోసారి పసిడి గురితో మెరిసింది. చైనాలోని హాంగ్జౌలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో ఇషా సింగ్ బంగారు పతకం సాధించింది. ఇటీవల మ్యూనిచ్‌లో జరిగిన ప్రపంచకప్‌లో వరల్డ్ రికార్డు నెలకొల్పిన ఇషా సింగ్ అదే జోరులో మరో స్వర్ణం ఖాతాలో వేసుకుంది. సోమవారం జరిగిన మహిళల 25మీటర్ల పిస్టల్ విభాగంలో ఇషా సింగ్ 40 హిట్స్‌తో అగ్రస్థానంలో నిలిచింది. చైనా షూటర్ జాంగ్ 37 హిట్స్‌తో రెండో స్థానంలో నిలువగా.. డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్ 28 హిట్స్‌తో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. ఒకే ఈవెంట్‌లో రెండు పతకాలు రావటంతో హాంగ్జౌ ప్రపంచకప్‌లో భారత్ పతకాల సంఖ్య 3కు చేరుకుంది. భారత్ ఓ పసిడి, ఓ రజతం సహా కాంస్య పతకం దక్కించుకుంది.



# సెప్టెంబర్‌లో మహేంద్రగిరి వారహి

సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.

# ఆదర్శకుటుంబంలో చిట్టిబాబు గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

--------





# త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ముగ్గురు స్టార్ హీరోయిన్లు ఒకే సినిమాలో భాగం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' కథ మాఫియా ప్రపంచం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఓ శక్తివంతమైన డాన్ జీవితాన్ని కేంద్రంగా చేసుకుని యాక్షన్, ఎమోషన్స్, థ్రిల్లింగ్ మలుపులతో కథ సాగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అట్లీ తన గత చిత్రాల మాదిరిగానే కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భారీ విజువల్ ట్రీట్‌ను అందించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.


# పొలిమేర-3 లో అర్జున్



టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. మొదటి భాగం విజయంతో ఉత్సాహంగా రెండో భాగాన్ని థియేటర్ల కోసం భారీ స్థాయిలో రూపొందించారు. 'పొలిమేర 2' విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. మిస్టరీ, హారర్, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది.ఇప్పుడు మూడో భాగం గత రెండు చిత్రాల కంటే మరింత భారీ స్థాయిలో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' చిత్రంతో అర్జున్ సర్జా మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# లావణ్యపై బాడీ షేమింగ్..

## అండగా నిలిచిన మెగా ఫ్యాన్స్



మెగా కుటుంబ కోడలు, నటి లావణ్య త్రిపాఠి తాజాగా బాడీ షేమింగ్‌కు గురయ్యారు. ప్రసవం అనంతరం ఆమె శరీర ఆకృతిలో వచ్చిన మార్పులపై సోషల్ మీడియా వేదికగా కొందరు నెటిజన్లు ప్రతికూల వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ ట్రోల్స్‌ను గట్టిగా తిప్పికొడుతూ లావణ్యకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.ఇటీవల ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన లావణ్య, మునుపటి కంటే కాస్త బొద్దుగా కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెలుగులోకి రావడంతో కొందరు నెటిజన్లు ఆమెను లక్ష్యంగా చేసుకుని 'లావుగా అయ్యారు', 'ఆంటీలా కనిపిస్తున్నారు' అంటూ అనుచితంగా వ్యాఖ్యానించారు.
మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకున్న లావణ్య, 2025 సెప్టెంబర్‌లో మగబిడ్డ (వాయువ్ తేజ్)కు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఆమె సినిమాలకు దూరంగా ఉంటూ తన సమయాన్ని పూర్తిగా మాతృత్వానికే కేటాయిస్తున్నారు. సాధారణంగా ప్రసవం తర్వాత హార్మోన్ల మార్పుల కారణంగా మహిళల శరీర బరువు పెరగడం అత్యంత సహజమైన విషయం.ఈ నేపథ్యంలో, ఒక నూతన తల్లిపై ఇటువంటి విమర్శలు చేయడం శోచనీయమని మెగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రసవానంతరం మహిళల శరీరంలో మార్పులు రావడం సహజం. గతంలో ఐశ్వర్య రాయ్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర కథానాయికలు కూడా ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు. సెలబ్రిటీలైనా, సామాన్యులైనా ప్రసవం తర్వాత తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ బాడీ షేమింగ్ సంస్కృతికి స్వస్తి పలకాలి" అంటూ వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం లావణ్యకు మద్దతుగా మెగా అభిమానులు చేస్తున్న పోస్టులు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి.



# 'ఇండియన్ ఐడల్ 16' విన్నర్ జ్యోతిర్మయి నాయక్..!

ప్రముఖ సింగింగ్ రియాలిటీ షో 'ఇండియన్ ఐడల్ సీజన్ 16' విజేతగా ఒడిశాకు చెందిన జ్యోతిర్మయి నాయక్ నిలిచారు. నిన్న అట్టహాసంగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో ఆమె రూ. 20 లక్షల నగదు బహుమతిని కూడా గెలుచుకున్నారు. ఫైనల్‌లో తనిష్క్ శుక్లా, అన్షికా చోంకర్, మన్‌రాజ్ వీర్ సింగ్, మైస్కమ్ బోసు, సుహైల్ సూఫీలతో పోటీపడి జ్యోతిర్మయి విజేతగా అవతరించారు. ఇండియన్ ఐడల్ చరిత్రలో ఒడిశా నుంచి టైటిల్ గెలుచుకున్న తొలి కంటెస్టెంట్‌గా ఆమె రికార్డు సృష్టించి, తన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.

**విజేత ప్రస్థానం..**

ఒడిశాలోని భువనేశ్వర్‌కు చెందిన 25 ఏళ్ల జ్యోతిర్మయి నాయక్, ఇండియన్ ఐడల్ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందకముందే ఒడిశా ప్రాంతీయ సంగీత పరిశ్రమలో సుపరిచితురాలు. ఆమె ఒక గాయని మాత్రమే కాదు, శిక్షణ పొందిన మ్యూజిక్ థెరపిస్ట్ కూడా. సంగీతం ద్వారా మానసిక, భావోద్వేగ సమస్యలకు చికిత్స అందించడంలో ఆమెకు నైపుణ్యం ఉంది. 'ఎపిక్ ఆరా లైఫ్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్ కథనం ప్రకారం.. రూర్కెలాలో జన్మించిన జ్యోతిర్మయి తల్లిదండ్రులు చక్రధర్ నాయక్, గౌరీ నాయక్. సంగీతంపై మక్కువ ఉన్న ఆమె తండ్రి, ఆమెను వృత్తిపరంగా ఈ రంగంలో ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు.'డెక్కన్ క్రానికల్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిర్మయి తన సంగీత ప్రయాణం గురించి పంచుకున్నారు. మూడో తరగతిలో ఉన్నప్పుడే రూర్కెలాలో బుద్ధ ప్రసాద్ రావు వద్ద హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం ప్రారంభించినట్లు తెలిపారు. భువనేశ్వర్ వెళ్లాక తన ప్రస్తుత గురువు బాలకృష్ణ భైరా వద్ద శిక్షణ కొనసాగించారు. అదే సమయంలో గురు శారదా ప్రసన్న సాహు వద్ద బాలీవుడ్ పాటలపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. "ఆయన 2023లో మరణించినా, ఆయన బోధనలు నన్ను నడిపిస్తూనే ఉన్నాయి. పాటను ఎలా పాడాలో కాదు, భావాలను ఎలా అందంగా పలికించాలో ఆయన నేర్పించారు" అని జ్యోతిర్మయి గుర్తుచేసుకున్నారు.జ్యోతిర్మయి భువనేశ్వర్‌లోని కీట్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. ఆ తర్వాత చెన్నై స్కూల్ ఆఫ్ మ్యూజిక్ థెరపీ నుంచి సర్టిఫికేషన్ పొందారు. భవిష్యత్తులో అలియా భట్, దీపికా పదుకొణెలకు ప్లేబ్యాక్ సింగర్‌గా పాడాలనేది తన కల అని ఆమె తెలిపారు. "ఇండియన్ ఐడల్ గెలవడం ఒక కల నిజమైనట్లుగా ఉంది" అని తన ఆనందాన్ని పంచుకున్నారు.



# సూపర్ స్టార్ మనవడి ధీమా..

## నటుడిగానే నా ప్రయాణం అంటున్న జై కృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేశ్ బాబు సోదరుడు రమేశ్ బాబు తనయుడు జై కృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. నటుడిగా తనను తాను నిరూపించుకుని, ఇండస్ట్రీలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడమే తన లక్ష్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జై కృష్ణ హీరోగా నటిస్తున్న తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' విడుదల కానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రాషా తడానీ కథానాయికగా నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీనియర్ నటుడు మోహన్ బాబు ఈ సినిమాలో ఒక శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం జులై 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ఈ సందర్భంగా జై కృష్ణ మాట్లాడుతూ, "దర్శకుడు అజయ్ గారు తీర్చిదిద్దిన పాత్రలు, భావోద్వేగాలు చాలా సహజంగా ఉన్నాయి. ఈ సినిమా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని నమ్ముతున్నాను. నటుడిగా నా ప్రతిభను చాటుకోవడానికి ఇది ఒక చక్కని కథ. మంచి సినిమాలు చేసే నటుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే నా తపన," అని పేర్కొన్నారు.దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ, "మహేశ్ బాబు గారి తరహాలోనే జై కృష్ణ కూడా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలం నిలిచిపోయే కథానాయకుడు అవుతాడు. సినిమా నేను అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది," అని ధీమా వ్యక్తం చేశారు. నటుడు నరేశ్ విజయకృష్ణ మాట్లాడుతూ, కృష్ణ గారి వారసత్వాన్ని జై కృష్ణ ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకెళ్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నటులు బ్రహ్మాజీ, వడ్లమాని శ్రీనివాస్, సినిమాటోగ్రాఫర్ జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com